


RNI NO:Title-Code:-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక

అనుక్షణం ప్రజల పక్షం...

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 1 సంచిక - 303 శనివారం 30 నవంబర్ 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -7 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Districts

# ఫార్మా భూసేకరణ ఉపసంహరణ

- ఫార్మా కంపెనీ నెలకొల్పాలన్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్న ప్రభుత్వం
- హకీంపేట,పోలేపల్లి ఫార్మా విలేజీలపైనావెనకడుగు
- ఇండస్ట్రియల్ కారిడార్‌పేరిట భూసేకరణకు త్వరలో మరోనోటిఫికేషన్ ఇవ్వనున్న సర్కార్
- ప్రతిపాదిత కారిడార్‌లలో కాలుష్యరహిత టెక్స్‌టైల్ పరిశ్రమలకు ప్రాధాన్యం



హైదరాబాద్, నవంబర్ 29 (జర్నలిస్ట్ వార్త): ఫార్మా పరిశ్రమల ఏర్పాటు కోసం చేపట్టిన భూసేకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. లగచర్లతో పాటు హకీంపేట, పోలేపల్లిలో ఫార్మా విలేజీల కోసం 1,358 ఎకరాల భూసేకరణ ప్రతిపాదనలను ప్రభుత్వం ఉపసంహరించుకుంది. ఫార్మా విలేజీ బదులుగా మల్టీపర్పస్ పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు మొదలుపెట్టింది. అందులో భాగంగా భూసేకరణను ఉపసంహరించు కుంది. ఈ మేరకు లగచర్ల గ్రామంలో భూసేకరణను ఉపసంహరించుకుంటున్నట్లు శుక్రవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. లగచర్లలో ఫార్మా విలేజ్‌ల కోసం ఆగష్టు 1వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఈ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. భూసేకరణకు వ్యతిరేకంగా రైతులు, స్థానికులు ఆందోళన చేయగా వారికి ప్రతిపక్షాలు సైతం మద్దతు తెలిపాయి. జరిగిన పరిణామాల దృష్ట్యా ఫార్మా ఇండస్ట్రీ నిమిత్తం భూసేకరణ కోసం ఇచ్చిన నోటి ఫికేషన్‌ను ప్రభుత్వం ఉపసంహరించుకుంది. మిగతాది 2లో...



# మరోసారి పోరుబాట

- తెలంగాణ రాష్ట్ర సమితికి జన్మస్థలం కరీంనగర్
- పరిస్థితుల కారణంగా మరోసారి పోరుబాట
- రాష్ట్ర సాధనలో కేసీఆర్ కృషి అనన్యసామాన్యం : మాజీ మంత్రి కేటీఆర్

కరీంనగర్ నవంబర్ 29 (జర్నలిస్ట్ వార్త): తెలంగాణ రాష్ట్ర సమితికి జన్మస్థలం కరీంనగర్ అనిపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. కరీంనగర్ జిల్లా అలుగునూరు చౌరస్తాలో శుక్రవారం నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమానికి కేటీఆర్ హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలోని పరిస్థితుల కారణంగా మరోసారి పోరాట బాట పట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కృషి అనన్య సామాన్యమైనదని కేటీఆర్ కొనియాడారు. కేసీఆర్ పదవులు ఆశించకుండా తెలంగాణ కోసం కృషి చేశారని తెలిపారు.

మిగతాది 2లో...




2లో.

# రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ సక్సెస్

సిద్దిపేటలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసిన హరీశ్‌రావు

కేసీఆర్ పోరాటం ఎప్పటికీ గుర్తుండిపోతుంది : ఎర్రబెల్లి దయాకర్‌రావు

# పెరిగిన చలి తీవ్రత

## న్యాల్కల్‌లో 7.9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతగా నమోదు

హైదరాబాద్, నవంబర్ 29 (జర్నలిస్ట్ వార్త): రాష్ట్రంలో చలి తీవ్రత పెరగుతున్నది. సంగారెడ్డి జిల్లాలోని న్యాల్కల్‌లో రాష్ట్రంలోనే అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. శుక్రవారం ఉదయం న్యాల్కల్‌లో 7.9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత రికార్డయింది. మిగతాది 2లో...



# ఫ్యూయల్ ఇథనాల్‌కు మాత్రమే కేంద్రం అనుమతి



- దిలావర్‌పూర్ కంపెనీకి అనుమతులపై పూర్తి వివరాలు బయటపెట్టిన తెలంగాణ ప్రభుత్వం
- ఇథనాల్, ఎక్స్‌ట్రా న్యూట్రల్ ఆల్కహాల్, ఫ్యూయల్ ఇథనాల్ సాకుతో అనుమతులు ఇచ్చినట్లు వెల్లడి

హైదరాబాద్, నవంబర్ 29 (జర్నలిస్ట్ వార్త): నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ లోని ఇథనాల్ కంపెనీకి సంబంధించిన వివరాలను తెలంగాణ ప్రభుత్వం బయటపెట్టింది. ఇక్కడ ఇథనాల్ కంపెనీకి బీఆర్ఎస్ హయాంలోనే అనుమతులు ఇచ్చినట్లు వెల్లడించింది. ఇథనాల్ కంపెనీకి అనుమతులు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించింది. ఇక్కడ పర్యావరణ అనుమతులను కూడా గత ప్రభుత్వం ఉల్లంఘించినట్లు తెలిపింది. ఇక్కడ ఫ్యూయల్ ఇథనాల్‌కు మాత్రమే కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని పేర్కొంది. మిగతాది 2లో...



# రైతన్నలకు నేడు సిఎం వరాలు

- 153లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడితో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిన తెలంగాణ
- ఆల్ టైమ్ హై రికార్డు రైతుపండుగ స్టాళ్లను పరిశీలించిన కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్
- రైతు బంధు కంటే బోనస్సే బాగుందంటున్న రైతులు :మంత్రి తుమ్మల
- నేటి సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు

# ములుగు జిల్లాలో మరో కొత్త మండలం

మంత్రి సీతక్క చొరవతో నెరవేరిన కల




2లో.

# గురుకులాల్లో కుట్రల వెనుక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం

- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కేటీఆర్‌పై కొండా సురేఖ సంచలన ఆరోపణలు
- గతంలో గురుకులాల కార్యదర్శిగా పని చేశారన్న కొండా సురేఖ
- ఏదో తప్పు చేసినందువల్లే పదేపదే జైలుకు పోతానని కేటీఆర్ అంటున్నాడని వ్యాఖ్య



హైదరాబాద్,నవంబర్ 29 (జర్నలిస్ట్ వార్త): బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై మంత్రి కొండా సురేఖ సంచలన ఆరోపణలు చేశారు. గురుకులాల్లో కుట్రల వెనుక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం ఉందని ఆమె ఆరోపించారు. గతంలో ఆయన గురుకులాల కార్యదర్శిగా పని చేశారని గుర్తు చేశారు. తన అనుచరులనే సిబ్బందిగా నియమించుకున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో గురుకులాల కుట్రల వెనుక ఆయన హస్తం ఉందన్నారు. ఈరోజు ఆమె మీడియాతో మాట్లాడుతూ... సంక్షేమ హాస్టళ్లను గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. హాస్టళ్లలోని విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. మిగతా 2లో...

# ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు ఇకపై 5 శాతం ఐఆర్

- ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా మధ్యంతర భృతి
- తాజాగా ఉత్తర్వులు జారీ

హైదరాబాద్,నవంబర్ 29 (జర్నలిస్ట్ వార్త): తెలంగాణలో ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇకపై ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు కూడా ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఐఆర్ పెంచుతూ జీవో జారీ చేసింది. ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు, యూనివర్సిటీల నాన్ టీచింగ్ స్టాఫ్, సహకార సొసైటీల ఉద్యోగులు, ఆయా సంస్థల పెన్షనర్లు ఇకపై ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లతో సమానంగా మధ్యంతర భృతి అందుకోనున్నారు. మూల వేతనం (బేసిక్ పే)పై 5 శాతం ఐఆర్ పెంచుతున్నట్టు ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో పేర్కొంది.



ప్రభుత్వం గతేడాది అక్టోబరులో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఐఆర్ పెంచింది. తమకు కూడా పెంచాలన్న వివిధ వర్గాల విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన రేవంత్ సర్కారు... ఆ మేరకు జీవో జారీ చేసింది.

# రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ సక్సెస్

హైదరాబాద్,నవంబర్ 29 (జర్నలిస్ట్ వార్త):
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగి నేటితో 15 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ జరుపుతున్నాయి. ఈ సందర్భంగా అన్ని జిల్లా కేంద్రాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ర్యాలీలు, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. సిద్ధిపేటలో మాజీ మంత్రి హరీష్‌రావు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని రంగదాంపల్లిలో అమరులవీరుల స్థూపం దగ్గర అంజలి ఘటించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లాలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో దీక్షా దివస్ నిర్వహిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో జరుగుతున్న దీక్షా దివస్ కార్యక్రమంలో మాజీ మంత్రి జోగు రామన్న, ఎమ్మెల్యే అనిల్ యాదవ్, జిల్లా బీఆర్ఎస్ ఇన్‌చార్జి గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ఆధ్వర్యంలో దీక్షా దివస్ నిర్వహిస్తున్నారు. వరంగల్‌లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో దీక్షా దివస్ కార్యక్రమం ఘనంగా జరుగుతోంది. నారాయణపేట జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌లో దీక్షా దివస్ జరుపుకుంటున్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. నల్లగొండ జిల్లా క్లాక్ టవర్ సెంటర్‌లో జిల్లా ఇన్‌చార్జి మన్నెం శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో దీక్షా దివస్ జరుపుకుంటున్నారు. మహబూబాబాద్ జిల్లాలో మాజీ మంత్రి రెడ్యానాయక్, మాజీ ఎంపీ మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తదితరులు దీక్షా దివస్‌లో పాల్గొన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి, ఇతర నేతలు దీక్షా దివస్ నిర్వహించారు. ములుగు జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవన్ వద్ద కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మాజీ ఎమ్మెల్యే గండ్ర ఆధ్వర్యంలో దీక్షా దివస్ జరుగుతోంది. మెదక్‌లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో దీక్షా దివస్ వేడుకలు జరుగుతున్నాయి. జనగామ జిల్లాలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో దీక్షా దివస్ జరుపుకుంటున్నారు.

### కేసీఆర్ పోరాటం ఎప్పటికీ గుర్తుండిపోతుంది : ఎర్రబెల్లి దయాకర్‌రావు

కేసీఆర్ పోరాటం ఎప్పటికీ గుర్తుండిపోతుందని, తెలంగాణ ఉద్యమ చరిత్రను మలుపు తిప్పిన రోజు అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలను ఫణంగా పెట్టిన వ్యక్తి కేసీఆర్ అని తెలిపారు. తెలంగాణను అద్భుతంగా అభివృద్ధి చేసిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. కానీ ఇవాళ తెలంగాణ సాధించిన కేసీఆర్‌ను కేసీఆర్‌ను ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ బిడ్డలపై తుపాకీ పట్టుకుని తిరిగి.. నేడు తుపాకీరాముడు ముచ్చట్లు చెబుతున్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి మండిపడ్డారు. త్వరలోనే తుపాకీ రాముడి తుప్పును ప్రజలు వదలగొడతారని విమర్శించారు.

# మరోసారి పోరుబాట

(మొదటి పేజి తరువాయి)

కేసీఆర్ అనేది పేరు కాదు.. తెలంగాణ పోరు అని పేర్కొన్నారు. కేసీఆర్ పోరాటంతోనే తెలంగాణ సాధించామని తెలిపారు. కానీ ఆనాడు ఉద్యమంలో అడ్రస్ లేని వాళ్లు ఇవాళ తెలంగాణ గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆనాడు ఉద్యమంలో మన మీదకు తుపాకీ తీసుకొచ్చినోడు ఇవాళ మాట్లాడుతున్నాడని రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే మీరు నాంపల్లి దర్గా దగ్గర అడుక్కుతినే వాళ్లని తెలంగాణ ప్రజల గురించి మాట్లాడుతున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ఇవాళ అదృష్టవంతుడు.. అధికారం ఆయన దగ్గర ఉందని కేటీఆర్ అన్నారు. అధికారం నీ దగ్గర ఉండొచ్చు కానీ.. తెలంగాణ ప్రజల అభిమానం మాత్రం కేసీఆర్‌కు, గులాబీ జెండాకే ఉందని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి అరచేతిలో వైకుంఠం చూపించారని కాంగ్రెస్ నాయకులపై మండిపడ్డారు. దొంగ మాటలు, నంగనాచి కబుర్లు చెప్పి నువ్వు గెలవచ్చు కానీ.. ఏ రోజుకైనా తెలంగాణ చరిత్ర రాసిన రోజు కేసీఆర్ హిమాలయ పర్వతమంతా ఎత్తులో ఉంటే.. కనీసం ఆయన కాలి గోటికి కూడా సరిపోని పాత్రలో ఉంటావనేది అక్షర సత్యమని చెప్పారు. దమ్ముంటే నీ ఏడాది పాలనపై ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసుకునేందుకు రాష్ట్రంలోని ఏ ఊరికైనా, ఏ తండాకైనా, ఏ బస్తీకైనా వెళ్లమని సవాలు విసిరారు. కాంగ్రెస్ ఏడాది పాలనతో తెలంగాణలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేరని కేటీఆర్ అన్నారు. ఆఖరకు గురుకులాల్లో ఉండే పిల్లలు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. హాస్టల్‌లో బువ్వ తిని ఆస్పత్రి పాలయ్యే పరిస్థితి ఉందని మండిపడ్డారు. హాస్టల్ విద్యార్థులు తిండి కోసం అలమటిస్తున్నారని అన్నారు. ఇది ఏడాది పాలనలో రాష్ట్ర పరిస్థితి అని అన్నారు. ఈ పాటి దానికి విజయోత్సవాలు చేసుకుంటున్నారని మండిపడ్డారు. వచ్చే నాలుగేళ్లు ప్రజల పక్షాన ఉద్యమిద్దామని బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు.

# రితేశ్వరి ఆత్మహత్య కేసును కొట్టేసిన గుంటూరు జిల్లా కోర్టు

### 2015లో వరంగల్‌కు చెందిన రితేశ్వరి ఆత్మహత్య

### న్యాయం కోసం తొమ్మిదేళ్లుగా పోరాటం



అమరావతి,నవంబర్ 29 (జర్నలిస్ట్ వార్త):
వరంగల్ జిల్లాకు చెందిన రితేశ్వరి ఆత్మహత్య కేసును గుంటూరు జిల్లా కోర్టు కొట్టివేసింది. ర్యాగింగ్, వేధింపుల ఆరోపణలతో 2015లో రితేశ్వరి ఆత్మహత్య చేసుకుంది. ఈ కేసులో న్యాయం కోసం ఆమె తల్లిదండ్రులు తొమ్మిదేళ్లుగా పోరాడుతున్నారు. రితేశ్వరి తల్లిదండ్రులు ప్రస్తుతం రాజమహేంద్రవరంలో ఉంటున్నారు. నాగార్జున యూనివర్సిటీలో ఆర్కిటెక్చర్ విద్యార్థిని రితేశ్వరి ఆత్మహత్య కేసులో కోర్టు ఈ రోజు తీర్పును వెలువరించింది. ప్రాసిక్యూషన్ నేరం నిరూపించలేకపోయిందని చెబుతూ కోర్టు కేసును కొట్టివేసింది.ర్యాగింగ్, వేధింపుల కారణంగా 2015లో రితేశ్వరి ఆత్మహత్య చేసుకుంది. తాను ర్యాగింగ్ కారణంగానే ఆత్మహత్య చేసుకున్నట్లు ఆమె సూసైడ్ నోట్ రాసింది. పెదకాకాని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. గుంటూరు కోర్టులో ఈ కేసు తొమ్మిదేళ్ల పాటు విచారణ జరిగింది. ఈరోజు కోర్టు తీర్పు వెలువరించింది.

# రైతన్నలకు నేడు సిఎం వరాలు

మహబూబ్‌నగర్ నవంబర్ 29 (జర్నలిస్ట్ వార్త):
శ నివారం నాడు జరగనున్న రైతుపండుగ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నదాతలకు వరాలు ప్రకటిస్తారని రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలియజేశారు.స్వతంత్ర భారతదేశంలో ఎన్నడూ ఏ రాష్ట్రంలో పండని విధంగా వానాకాలంలో రాష్ట్రంలో 66.7 లక్షల ఎకరా ల్లో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పం డిందని ఇది ఇప్పటివరకు ఉన్న జీవితకాల రి కార్డు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్ప డి సంవత్సర కాలం పూర్తవుతున్న సందర్భం గా ప్రజాపాలన విజయోత్సవాల నిర్వహణలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లాలో ఏర్పాటు చేసిన మూడు రోజుల రైతు పండుగ, ఈనెల 30న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించడానికి శుక్రవారం వచ్చిన ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. రైతు పండుగలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. దేశంలోనే అత్యధికంగా వరి సాగు చేసి దేశంలో మొదటి స్థానం సాధించిందని అన్నారు. అందుకే రైతులు పండుగ చేసుకుంటున్నారని చెప్పారు. రైతులకు మంచి పంటలు పండాయని, ప్రభుత్వం సైతం దొడ్డ రకానికి మద్దతు ధరకు కొనుగోలు చేసి సన్న రకం వరికి మద్దతు ధరతోపాటు అదనంగా క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇస్తున్నామని అన్నారు.
రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం ధాన్యం కొంటుందని తెలిపారు. రైతు పండుగ ఏర్పాట్లు, స్టాళ్లు చాలా అద్భుతంగా ఉన్నాయని ఇందుకు కారణం వ్యవసాయ శాఖ మంత్రి అనుభవం అని కొనియాడారు. రాష్ట్ర పరిస్థితులు ఎలా ఉన్నా ప్రభుత్వం పూర్తిగా రైతు పక్షపాతి, వ్యవసాయ పక్షపాతి అని అన్నారు. గత పాలకులు రుణమాఫీ చేస్తామని చెప్పి మొదటి 5 సంవత్సరాల్లో కేవలం వడ్డీ మాత్రమే మాఫీ చేశారని, తర్వాత అరకొర రుణమాఫీ చేసి చేతులెత్తేసిందని అన్నారు. ప్రస్తుతం రూ.18 వేల కోట్లతో 21 లక్షల మంది రైతుల రుణమాఫీ చేశామని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రైతులకు అండగా ఉండేందుకు ఏది మంచిదో రైతులే చెప్పాలని, మీ సలహాలు, సూచనలు వినడానికే ఈ రైతు సదస్సును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతుల అభిప్రాయం మేరకు వారికి మేలు చేసే పథకాలనే కొనసాగిస్తామని తెలిపారు. రైతుబంధు కంటే బోనస్సే బాగుందని రైతులు అంటున్నారని తుమ్మల వ్యాఖ్యానించారు. రైతులు పామాయిల్ సాగు చేయాలని, 4 సంవత్సరాలు పెట్టుబడి ప్రభుత్వమే భరిస్తుందన్నారు. వలస జిల్లాగా పేరు పడ్డ మహబూబ్‌నగర్ జిల్లాకు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు చాలా ముఖ్యమైదని, దీనికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి త్వరగా పూర్తి చేయించాలని సభాముఖంగా నీటి పారుదల శాఖ మంత్రికి విజప్తి చేశారు. మార్చి లోపల కోతలు ప్రారంభిస్తేనే నూకలు తక్కువ అవుతాయని, లేకుంటే బియ్యం నూకల శాతం అధికంగా ఉంటాయని అన్నారు. అందువల్ల ఎండాకాలం పంటకు నీరు ఎప్పుడు విడుదల చేస్తారో త్వరగా నిర్ణయం తీసుకోవాలని సహచర మంత్రిని కోరారు. రైతులకు అన్నివిధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి చిన్నారెడ్డి, దేవరకద్ర, మహబూబ్‌నగర్, జడ్చర్ల, షాద్‌నగర్, వనపర్తి, మక్తల్, అచ్చంపేట, నారాయణపేట, కల్వకుర్తి ఎంఎల్ఎలు జి మధుసూదన్ రెడ్డి, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి, వీర్లపల్లి శంకర్, తూడి మేఘా రెడ్డి, వాకిటి శ్రీహరి, వంశీకృష్ణ, పర్ణిక రెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి, రాష్ట్ర రైతు సంఘాల అధ్యక్షుడు కోదండ రెడ్డి, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావు, కమిషనర్ గోపి, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

# ఫార్మా భూసేకరణ ఉపసంహరణ

(మొదటి పేజి తరువాయి)

ఫార్మా విలేజీల కోసం లగచర్లలో 632 ఎకరాలు, హకీంపేట, పోలేపల్లిలో ఫార్మా విలేజీల ఏర్పాటు కోసం జూన్ 7వ తేదీన టిజిఐఐసీ 1,358 ఎకరాల భూసేకరణకు ప్రతిపాదనలు ఇచ్చింది. టిజిఐఐసీ ప్రతిపాదనల మేరకు పట్టా, అసైన్డ్ భూములను సేకరించేందుకు తాండూరు ఆర్డీఓను జూన్ 28వ తేదీన భూసేకరణ అధికారిగా వికారాబాద్ జిల్లా కలెక్టర్‌గా నియమించారు. పోలేపల్లిలో 71 ఎకరాలు, లగచర్లలో 632 ఎకరాల భూసేకరణకు జూలై, ఆగష్టులో అనుమతిచ్చారు.లగచర్లలో ఫార్మాసిటీ భూసేకరణ నోటిఫికేషన్ ను రద్దు చేసిన ప్రభుత్వం అక్కడే కొత్తగా ఇండస్ట్రీయల్ కారిడార్ భూసేకరణకు ప్రభుత్వం నిర్ణయించినట్లుగా తెలుస్తోంది. ఫార్మా కాకుండా వేరే కంపెనీలు అయితే స్వచ్ఛందంగా భూములు ఇస్తామని స్థానికులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసిన నేపథ్యంలో అక్కడ భారీ ఎత్తున ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటుకు ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసింది. ఇందుకు అవసరమైన కొత్త నోటిఫికేషన్‌ను త్వరలో విడుదల చేయబోతున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కొత్తగా ఏర్పాటు చేయబోయే ఇండస్ట్రీయల్ పార్క్‌లో టెక్స్ టైల్ కంపెనీలకు ప్రాధాన్యత ఉంటుందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. పొల్యూషన్ ఉండదు, స్థానిక యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు వస్తాయన్న ఆలోచనతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోబోతున్నట్లుగా తెలుస్తోంది.
అయితే ఫార్మా పరిశ్రమలపై లగచర్లలో రైతులు ఆందోళన చేయడంతో ప్రభుత్వం దీనిని పునః సమీక్షించింది. అక్కడ పెట్టేది ఫార్మావిలేజీ కాదని పారిశ్రామిక జోన్ అని ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఫార్మా విలేజీల ఏర్పాటు కోసం భూసేకరణ ఉప సంహ రించుకున్నట్లు వికారాబాద్ కలెక్టర్ టిజిఐఐసీకి తెలియచేశారు. ఫార్మా విలేజీల బదులుగా మల్టీపర్పస్ ఇండస్ట్రీయల్ పార్కు కోసం తాజాగా భూసేకరణ కోసం ప్రతిపాదనలు సమర్పించింది. ఈ నేపథ్యంలోనే గతంలో ఫార్మా సిటీ విలేజీల కోసం ఇచ్చిన భూసేకరణ నోటిఫికేషన్‌లను వెనక్కి తీసుకున్నట్లు వికారాబాద్ కలెక్టర్ పత్రికల్లో ప్రకటనలు జారీ చేశారు. తాజాగా ఇండస్ట్రీయల్ పార్కు భూసేకరణ కోసం తాండూరు సబ్ కలెక్టర్‌ను ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ నియమించారు. త్వరలో భూసేకరణ కోసం నోటిఫికేషన్ జారీ చేయనున్నారు.

# ములుగు జిల్లాలో మరో కొత్త మండలం

హైదరాబాద్, నవంబర్ 29 (జర్నలిస్ట్ వార్త):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ములుగు జిల్లాలోని మల్లంపల్లిని ప్రత్యేక మండలంగా ప్రకటిస్తూ జీవో 125ను గురువారం సాయంత్రం విడుదల చేసింది. మల్లంపల్లి, రాంచంద్రాపూర్ రెవెన్యూ గ్రామాలతో పాటు వాటి పరిధిలోని గ్రామ పంచాయతీలను కలిపి ప్రత్యేక మండలంగా ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది. దీంతో ఎన్నో ఏళ్లుగా మల్లంపల్లి ప్రజలు చేస్తున్న పోరాటానికి తెరపడినట్లైంది. రాష్ట్ర ప్రభుత్వం 2016 లో జిల్లాల పునర్విభజన చేపట్టి.. ఉమ్మడి వరంగల్ ను ఐదు జిల్లాలుగా విభజించింది. దీంతో ములుగు ను కూడా జిల్లా కేంద్రంగా చేయడంతో పాటు మల్లంపల్లిని ప్రత్యేక మండల కేంద్రంగా ప్రకటించాలని అప్పట్లో పోరాటాలు జరిగాయి. దీంతో 2019 ఫిబ్రవరి నెలలో ములుగును జిల్లాగా ప్రకటిస్తూ అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కానీ మల్లంపల్లి ప్రత్యేక మండల డిమాండ్ మాత్రం అలాగే పెండింగ్ లో పడిపోయింది. ఈ క్రమంలో 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు గత బీఆర్ఎస్ ప్రభుత్వం మల్లంపల్లిని మండలంగా ఏర్పాటు చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది. కానీ వివిధ కారణాల వల్ల ఆ ప్రక్రియ తెరమరుగైంది. ఇదిలా ఉంటే అసెంబ్లీ ఎన్నికల సమయంలో స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న సీతక్క స్పష్టమైన హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మల్లంపల్లి మండల ఏర్పాటు పై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ మేరకు గురువారం ప్రభుత్వం మల్లంపల్లి ని ప్రత్యేక మండలంగా ప్రకటిస్తూ 125జీవో విడుదల చేశారు. ములుగును జిల్లాగా ప్రకటించిన సమయంలో ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట, తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట మండలాలతో పాటు నూతనంగా ఏర్పాటైన కన్నాయిగూడెం, ఖమ్మం జిల్లాలోని వాజేడు, వెంకటాపురం మండలాలను కలుపుతూ మొత్తం 9 మండలాలతో ములుగు జిల్లాను ఏర్పాటు చేశారు. గురువారం ప్రభుత్వం వెలువరించిన ఉత్తర్వులతో మల్లంపల్లి జిల్లాలో పదో మండలంగా అవతరించింది. కాగా నూతనంగా ఏర్పాటైన మల్లంపల్లి మండల పరిధిలో మల్లంపల్లి, ఎండీ గౌడ్ పల్లి, పందికుంట, రాంచంద్రాపురం, కొడిశలకుంట, శివతండా, ముద్దునూరు తండా, దేవ నగర్, గుర్తూరు తండా, శ్రీనగర్ గ్రామపంచాయతీలు కొనసాగనున్నాయి. ప్రత్యేక మండలం ఏర్పాటు కోసం ఇక్కడి ప్రజలు కొన్నేళ్లుగా ఎదురు చూస్తుండగా.. ప్రభుత్వం ఇచ్చిన జీవో తో స్థానికుల్లో హర్షం వ్యక్తమవుతోంది. వాస్తవానికి మల్లంపల్లిని ములుగు మాజీ జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ నేత, దివంగత కుసుమ జగదీష్ పేరున ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉంది. కానీ ప్రభుత్వం మల్లంపల్లి పేరుతోనే జీవో విడుదల చేయగా.. కొందరు బీఆర్ఎస్ నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే స్థానికులు మాత్రం మల్లంపల్లిని ప్రత్యేక మండలం చేయాలనే డిమాండ్

## గురుకులాల్లో కుట్రల వెనుక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం

(మొదటి పేజి తరువాయి)

తమ ప్రభుత్వం వచ్చాక హాస్టల్లో ఓ విద్యార్థిని చనిపోయిందన్నారు. బాధిత విద్యార్థినికి ప్రత్యేక వైద్య సదుపాయం అందించామన్నారు. దురదృష్టవశాత్తూ చనిపోయిందన్నారు. ఆమె మృతిపై రాజకీయం చేయవద్దని కోరారు.బీఆర్ఎస్ హయాంలో హాస్టళ్లలో భోజనంలో పురుగులు వచ్చేవన్నారు. సంక్షేమ హాస్టళ్లలో సదుపాయాలు కొరవడినా బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. విద్యార్థిని మృతిని రాజకీయం చేయవద్దని కోరారు.
అందుకే కేటీఆర్ పదేపదే జైలుకు పోతా అంటున్నాడుకేటీఆర్ ఏదో తప్పు చేసినట్లున్నాడని, అందుకే జైలుకు పోతానని పదేపదే అంటున్నాడని మంత్రి అన్నారు. గిరిజనుల కోసం జైలుకు పోతానంటున్నాడు... మూసీ నది కోసం జైలుకు పోతానని అంటున్నాడు... కానీ తాను చేసిన తప్పులకు జైలుకు పోతానని కేటీఆర్‌కు తెలుసు... అందుకే ప్రజల కోసం జైలుకు పోతానని అంటున్నాడని విమర్శించారు.బీఆర్ఎస్ హయాంలో తాను కూడా ఎమ్మెల్యేగా ఉన్నానని, కానీ కేసీఆర్ లేదా కేటీఆర్ ఎప్పుడైనా ఎమ్మెల్యేలను కలిసి సమస్యలు విన్నారా? అని ప్రశ్నించారు. కనీసం వారు మంత్రులకు కూడా దొరకలేదని విమర్శించారు. కానీ ఈరోజు నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ప్రజలు ఐదేళ్లు పాలించాలని అధికారం ఇస్తే ప్రభుత్వాన్ని దింపుతానని సైకోరావు అనడం విడ్డూరమని కేటీఆర్‌ను ఉద్దేశించి అన్నారు.
కానీ తాను చేసిన తప్పులకు జైలుకు పోతానని కేటీఆర్‌కు తెలుసునన్నాడు

## ఫ్యూయల్ ఇథనాల్‌కు మాత్రమే కేంద్రం అనుమతి

(మొదటి పేజి తరువాయి)

గత ప్రభుత్వం కేంద్రం అనుమతులను పట్టించుకోలేదని తెలిపింది. ఇథనాల్, ఎక్స్‌ట్రా న్యూట్రల్ ఆల్కహాల్‌కు గత ప్రభుత్వ కేబినెట్ అనుమతులు ఇచ్చిందని తెలిపింది. ఇండస్ట్రియల్ స్పిరిట్స్, అబ్జల్యూట్ ఆల్కహాల్‌కు కూడా నాటి కేబినెట్ ఆమోదం తెలిపిందని వెల్లడించింది. ఫ్యూయల్ ఇథనాల్ సాకుతో కంపెనీకి అనుమతులు ఇచ్చినట్లు తెలిపింది. మినహాయింపుల కోసం కంపెనీ అడ్డదారులు తొక్కిందని వెల్లడించింది.గత ప్రభుత్వ మంత్రివర్గంలోనే పీఎంకే డిస్టిల్లేషన్స్ కంపెనీకి అనుకూలంగా అనుమతులు ఇచ్చారని తెలిపింది. కేంద్ర పర్యావరణ అనుమతి ప్రకారం స్థానిక సంస్థల ఎన్‌వోసీ తీసుకోవాలని తెలిపింది. కానీ స్థానిక సంస్థల అనుమతులు లేకుండానే కాంపౌండ్ వాల్ కూడా నిర్మించినట్లు వెల్లడించింది. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం అండతో పీఎంకే డిస్టిలేషన్స్ నిబంధనలు ఉల్లంఘించిందని పేర్కొంది.
2022 అక్టోబర్ 22న గత ప్రభుత్వం లెటర్ ఆఫ్ ఇండెంట్ జారీ చేసిందని తెలిపింది. 600 లక్షల లీటర్ల ఇథనాల్, ఇతర ఉత్పత్తులకు గత ప్రభుత్వం ఎన్‌వోసీ జారీ చేసినట్లు వెల్లడించింది. 2022 డిసెంబర్‌లో కేబినెట్ ఈ నిర్ణయాన్ని ర్యాటిఫై చేసిందని వెల్లడించింది. ఈ కంపెనీ ప్రజాభిప్రాయ సేకరణ నుంచి మినహాయింపు పొందిందని తెలిపింది. కంపెనీ స్వీయ ధృవీకరణ ఆధారంగా మినహాయింపు ఇచ్చినట్లు వెల్లడించింది. 2023 ఫిబ్రవరి 24న కేంద్రం ఫ్యూయల్ ఇథనాల్‌కు, 2023 జూన్ 15 నాటికే నీటి కేటాయింపులకు, 2023 డిసెంబర్ 7కు ముందే టీఎస్ఐపాస్ ద్వారా అనుమతులు ఇచ్చినట్లు తెలిపింది.

# ఎరిగిన చలి తీవ్రత

(మొదటి పేజి తరువాయి)

కోహిర్‌లో 9.2 డిగ్రీలు, గుమ్మడిదలలో 9.2, సత్వార్‌లో 9.3, మెదక్ జిల్లా శివ్వంపేటలో 8.9, సిద్దిపేట జిల్లా పోతిరెడ్డిపేటలో 10.9 డిగ్రీలు నమోదయింది. ఇక ఆదిలాబాద్‌లో 9.7 డిగ్రీలు, పటాన్‌చెరులో 12.2, హనుమకొండలో 13.5, రామగుండంలో 13.8, నిజామాబాద్‌లో 14.3 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. కాగా, రాష్ట్రంలోని 31 జిల్లాల్లో 15 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు నమోదు కావడం చలి తీవ్రతకు అద్దంపడుతున్నది. ఉదయం 8 దాటినా ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావాలంటే వణికిపోతున్నారు. చలిమంటలు వేసుకుని కాచుకుంటున్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా భీమ్‌పూర్-టీలో అత్యల్పంగా 8.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైన విషయం తెలిసిందే. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో 10 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రత నమోదైంది. నిజామాబాద్ జిల్లా జుక్కల్‌లో 10.4 డిగ్రీలు, సిద్దిపేట జిల్లా కోట్‌గిరిలో 10.4, కొండపాకలో 10.6 డిగ్రీలు, నిర్మల్ జిల్లా పెంబిలో 10.7 డిగ్రీలు, వికారాబాద్ జిల్లా మరిపల్లిలో 10.8 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# చలి కాలంలో జాగ్రత్తలు తప్పనిసరి పాటించాలి

## -తల్లాడ ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రత్నమనోహర్



తల్లాడ/నవంబర్ 29(జర్నలిస్ట్ వార్త):
తల్లాడ మండల ప్రజలు జాగ్రత్తలు పాటించి ఆరోగ్యాంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలో చలి క్రమంగా పెరుగుతోం ది. జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రానున్న రోజుల్లో ఇంకా తగ్గే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ చెబుతోంది.

**వాతావరణంలో మార్పులు...**

చలి తీవ్రత వల్ల రాష్ట్రంలో మ ళ్లీ జ్వరాల తీవ్రత పెరిగింది. జలుబు, దగ్గు జ్వరాలు, సీజనల్ ఇన్ఫ్లుయెంజా కేసులతో బాధితులు ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. గ తం వారం పది రోజులుగా ఎక్కడ చూసినా దగ్గు, జలుబు, తు మ్ము లు, ఫ్లూ సమస్యలతో బాధపడుతున్నవారే ఎక్కువగా కనిపిస్తున్నారు. రాష్ట్రంలో క్రమంగా చలి పెరుగుతుంటే, మరోవైపు జ్వరాలు దడపుటిస్తున్నాయి. రాష్ట్రంలో డెంగీ, మలేరియా, చికున్‌గున్యా కేసులు తగ్గుముఖం పడుతుండగా, చల్లటి వాతావరణంతో జలుబు, దగ్గు, గొంతునొప్పి, ఫ్లూ జ్వరం, ఆయాసం, కేసులు పెరుగుతున్నాయి. అస్త మా, సీవోపీడీ (క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ ప ల్మనరీ డీసీజ్), అలర్జీ, న్యుమోనియా తదితర శ్వాసకోశ వ్యాధుల ము ప్పు పొంచి ఉంది. శ్వాసకోశ వ్యాధులతో రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై వైరస్ త్వరగా దాడి
చేస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. చిన్నారులపై చలి తీవ్ర ప్రభావం చూపిస్తుందని చిన్న పిల్లల వైద్యులు తెలిపారు.

**-అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు**

వాతావరణ మార్పులతో చల్లటి గాలులకు శరీరం తెల్లగా పొడిబారినట్లు మారిపోతోంది. పెదవులు పగిలిపోయి, ముఖం కాంతి హీనంగా మారుతోంది. అరికాళ్ల పగుళ్లు ఏర్పడుతున్నాయి. శరీరంలో తేమ శాతం తగ్గడంతో చర్మ రక్షణ శక్తి తగ్గి దురదలు వస్తాయంటున్నారు. ముఖంపై పొడిబారిపోవడం వల్ల పగుళ్లు వస్తాయని వైద్యులు వివరించారు. చేతులపై పగుల మాదిరిగా తెల్లటి గీతలు వస్తాయంటున్నారు. ఈ తరహా సమస్యలు మధుమేహం రోగులకు వస్తే ఇబ్బందులుంటాయని, ఇన్‌ఫెక్షన్ పెరుగుతుందని పేర్కొంటున్నారు. వాతావరణం మార్పుతో వైరస్ శక్తివంతం కావడంతో ప్రజలపై దాడి చేస్తోంది. దీంతో దగ్గు, ఆయాసం, గాలి పీల్చుకోవడం వంటి సమస్యలతో బాధపడే వారి సంఖ్య బాగా పెరిగింది. ఐదారు రోజుల్లో తగ్గే జబ్బు, అలర్జీలు ప్రస్తుతం వారం నుంచి రెండు వారాలు ఉంటున్నాయని వైద్యులు తెలిపారు. న్యుమోనియా, అస్తమా వంటి జబ్బులు కూడా పెరిగాయంటున్నారు. అస్తమా ఉంటే అవస్థే
అస్తమా, న్యుమోనియా, సిఒపిడి, గుండె వ్యాధులతో బాధపడే వారికి చలికాలం కష్టమేనని వైద్యులు అంటున్నారు. చల్లటి ప్రదేశంలో తిరిగినా, చల్లటి ఆహారం తీసుకున్నా, ఎసి గదుల్లో ఉన్నా అస్తమా సమస్య పెరుగుతుంది. చలికాలంలో దగ్గు, జలుబు వంటి సమస్యలు వస్తే అస్తమా, న్యుమోనియా రోగులకు మరింత అసౌకర్యంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అస్తమా, న్యుమోనియాతో బాధపడేవారు మందులు వాడకపోతే సమస్య తీవ్రంగా మారే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.
గుండె జబ్బు బాధితులు జాగ్రత్తగా ఉండాలి, చలికాలంలో గుండె జబ్బులు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు చెబుతున్నారు. బ్లాక్స్, కొలెస్ట్రాల్ ఉన్న వారిలో రక్తనాళాల్లో పగుళ్లు ఏర్పడే అవకాశం ఉండడంతో గుండె వైఫల్యం చెందే ముప్పు ఉంటుంది. అధిక బరువు, అస్తమా, గుండె జబ్బులున్న వారు వాకింగ్ విషయలో అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీ బాధితులు అప్రమత్తంగా ఉండాలని, మధుమేహ రోగులు చల్లటి ప్రదేశంలో పడుకోవద్దని, పొగమంచు బారిన పడకుండా ఉండడానికి మాస్కులు ధరించాలని, గోరు వెచ్చటి నీటితో స్నానం చేయాలని, చలిగాలి ఉన్న సమయంలో పిల్లలు, వృద్ధులు బయట తిరగొద్దని పేర్కొంటున్నారు. శ్వాసకోశ, చెవి, ముక్కు, గొంతు సమస్యలున్నవారు చలికాలంలో జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. నీరు వేడిచేసి వడపోసుకుని తాగాలని, వెచ్చని దుస్తులు, శరీరం పూర్తిగా కవర్ అయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. చల్లటి పానీయాలు, ఐస్‌క్రీమ్‌లు తీసుకోవద్దని, గొంతునొప్పి ఉన్న వారు ప్రతిరోజూ రెండుసార్లు వేడి చేసిన నీటిలో కొంచెం ఉప్పు వేసి వాటిని పుక్కిలించి ఉమ్మి వేయాలని, ఇలా ఉదయం సాయంత్రం చేస్తే గొంతు నొప్పి తగ్గే అవకాశముందని పేర్కొంటున్నారు. ఫ్రిజ్‌లో పెట్టిన నీరు తాగొద్దని, వేడి ఆహారం తీసుకోవాలని చెబుతున్నారు. ఇవన్‌టి సమస్యలున్న వారు వైద్యులను సంప్రదించి వారి సలహాలు పాటించాలని సూచిస్తున్నారు.

# జిల్లా స్థాయిలో బహుమతి పొందిన సిద్ధార్థ విద్యార్థులు



చెన్నారావుపేట/ నవంబర్ 29 (జర్నలిస్ట్ వార్త): మండల కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్ చెందిన విద్యార్థులు చెకుముకి సైన్స్ సంబరాలు లో భాగంగా జిల్లాస్థాయిలో బహుమతులు సాధించినట్లు సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి శుక్రవారం తెలిపారు. పాఠశాలకు చెందిన తూర్పాటి యశ్వంత్, అక్కనపెల్లి అనీష్, పతంగి శశాంక్ అనే అనే విద్యార్థులు నర్సంపేట లోని ఓ ప్రైవేటు పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో రెండవ బహుమతి సాధించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అండెం కరుణాకర్ రెడ్డి. మేడి రమేష్ గౌడ్, దామెర గణేష్ , వల్ల వేణు. విష్ణు. పరమేశ్వర్. తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయికి ఎంపికైన సిద్ధార్థ విద్యార్థులు



చెన్నారావుపేట/నవంబర్ 29 (జర్నలిస్ట్ వార్త):
మండల కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్ చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కు ఎంపికయ్యారు. లక్నపల్లిలోనీ శివాని హైస్కూల్లో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని వెల్దండి శ్రీజ సహజ వ్యవసాయం అనే అంశంపై ప్రదర్శన చేయగా జూనియర్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది. అలాగే ముద్దునూరి మానస సహజ వనరులు ఉపయోగంపై అనే అంశంపై ద్వితీయ బహుమతి సాధించగా, దామెర విశృత్ , రవాణా సౌకర్యాలు అనే అంశంపై జూనియర్ విభాగంలో ద్వితీయ బహుమతినీ,పతంగి శశాంక్ సీనియర్ విభాగంలో తృతీయ బహుమతిని సాధించడం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి ,అండెం కర్ణాకర్ రెడ్డిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో మేడి రమేష్ గౌడ్ గైడ్ టీచర్లు దామర గణేష్ .మేకలవిష్ణు. వల్ల వేణు. నవీన్ ,పరమేశ్వర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పట్టు వదలని విక్రమార్కుడు కేసీఆర్

## -బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్







బోథ్ / నవంబర్ 29 (జర్నలిస్ట్ వార్త):
పట్టు వదలని విక్రమార్కుడు కేసీఆర్ అని జోగు రామన్న, జిల్లా ఇంచార్జి గంగాధర్ గౌడ్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా దీక్ష దివాస్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జోగు రామన్న, జిల్లా ఇంచార్జి గంగాధర్ గౌడ్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీలో కేసీఆర్ తో పాటు ఉద్యమ కారుల చిత్రాలను వీక్షించి ఉద్యమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం కార్యకర్తలతో కలిసి కేసీఆర్ ఉద్యమం, గత 10 ఏండ్ల తెలంగాణ అభివృద్ధి డాక్యుమెంటరీని వీక్షించారు. ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ నెరడిగొండ నుంచి కార్యకర్తలతో కలిసి భారీ కాన్వాయ్ తో జిల్లా కేంద్రంలోని పార్టీ ఆఫీసుకు చేరుకున్నారు. సభలో ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ అనేక పోరాటాల తర్వాత కాంగ్రెస్ వైఖరిని నిలదిస్తూ ' కేసీఆర్ సచ్చుడో – తెలంగాణ వచ్చుడో ' అనే పదానికి ధార పోసి 2009 నవంబర్ 29న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆనాడు ఆమరణ నిరాహారదీక్షకు శ్రీకారం చుట్టారని ఆరోజు తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన అపూర్వ ఘట్టమని, యావత్ తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసిన దీక్ష అని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను తెగించిన దీక్ష అని అన్నారు. చావు నోట్లో తల పెట్టి కేసీఆర్ సాధించిన ఈ తెలంగాణను ఇప్పుడు కాంగ్రెస్ చేతిలో ఆగం కానివ్వొద్దు అని కార్యకర్తలందరు ఎక్కడిక్కడ నిలదిస్తూ ఉండాలని ప్రజలకు అండగా నిలవాలని అన్నారు.

# ఇచ్చొడ రోడ్డు పనులను పరిశీలించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్






బోథ్ / నవంబర్ 29 (జర్నలిస్ట్ వార్త): ఇచ్చొడ మండల కేంద్రంలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డుపై గల ట్రాఫిక్ ను క్లియర్ చేస్తూ వాహనదారులతో మాట్లాడి రోడ్డు పనులు పూర్తయ్యేంత వరకు సహరించాలని పోలీసులు తెలుపుతున్న ట్రాఫిక్ ఆంక్షలను పాటించాలని కోరారు. అదేవిధంగా మరి కొన్ని రోజుల్లో ఇచ్చొడ ప్రజల చిరకాల వాంఛ నెరవేరబోతుందని అన్నారు. ఈ సందర్భంగా వారి వెంట నాయకులు కార్యకర్తలు అభిమాన జనం వున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతోనే

# కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ

## -ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



వరంగల్ జిల్లా బ్యూరో/నవంబర్ 29(జర్నలిస్ట్ వార్త):
వరంగల్ ప్రజల చిరకాల స్వప్నమైన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ సాకారం అయిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతోనే కోచ్ ఫ్యాక్టరీ కల నెరవేరిందన్నారు.శు క్రవారం హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో ఆయన మాట్లాడుతూ 2025 ఆగస్టు వరకు ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తవుతుందని రైల్వే శాఖ ఉన్నతాధికారులు తెలిపారన్నారు.ఇటీవలే ఢిల్లీలో తెలంగాణ భవన్ లో కాంగ్రెస్ పార్టీ ఎంపీలు కేంద్రాన్ని నిలదీశారని అన్నారు.గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ఏనాడు ఢిల్లీ పెద్దలను కలవలేదు.కానీ సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో జులై,ఆగస్టు,మార్చిలో ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి విభజన హామీల ప్రకారం కోచ్ ఫ్యాక్టరీ కల నెరవేర్చారని స్పష్టం చేశారు.కోచ్ ఫ్యాక్టరీలతో పాటు విమానాశ్రయం,వెల్నెస్ సెంటర్,గిరిజన యూనివర్సిటీ ఇలా రెండో రాజధానిగా వరంగల్ శరవేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా మీద ఇంత మక్కువ చూపెడుతున్న సీఎం రేవంత్ రెడ్డికి,వరంగల్ ఎంపీ శ్రీమతి కడియం కావ్య లకు,కేంద్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు.

# టీపీసీసీ అధ్యక్షుడి ని కలిసిన సామ రూపేష్ రెడ్డి



బోథ్ / నవంబర్ 29 (జర్నలిస్ట్ వార్త): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మకంటి మహేష్ కుమార్ గౌడ్ నుఆదిలాబాద్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్ రెడ్డిశుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. హైదరాబాద్ లోని గాంధీభవన్ లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు అదిలాబాద్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడిగా పోటీ చేసినట్లు తెలిపారు .ఈ సందర్భంగా అదిలాబాద్ నియోజకవర్గంలో జరుగుతున్న పార్టీ పరిస్థితిపై కాసేపు ఆయనతో చర్చించారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు పదవీవిరమణ సర్వసందరం

## -కృష్ణపెల్లి రాజేశుడు ఉపాధ్యాయుడిపదవి విరమణ

## -హాజరైన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



బోథ్ / నవంబర్ 29 (జర్నలిస్ట్ వార్త): ఇచ్చోడ మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న కృష్ణపెల్లి రాజేశుడు టీచర్ తన 38 సంవత్సరాల కాలం విధులు నిర్వహించి పదవిశుక్రవారం పదవి విరమణ అదే పాఠశాలలో పొందిన వారికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరై కృష్ణపెల్లి రాజేశుడు టీచర్ కి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సభను విద్యార్థులకు ఉద్దేశించి మాట్లాడారు తను కూడా ఇదే పాఠశాలలో చదివి ఎమ్మెల్యే అయ్యాను మీరు కూడా పట్టుదలతో చదివి ఉన్నత స్థాయిలో ఎదగాలి అని అన్నారు.





# వర్ధన్నపేట మున్సిపాలిటీలో కేంద్ర బృందం పర్యటన...

కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల పై వివరాలు ఆరా...






వర్ధన్నపేట/నవంబర్ 29(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మున్సిపాలిటిలో శుక్రవారం కేంద్ర బృందం బృందం అధికారులు సందీప్,టి.కె సింగ్,శుభం అరూర,శోభ రావత్ శుక్రవారం పర్యటించారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి కేంద్ర బృందం వివరాలు అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా అమృత్ 2.0 నుండి చేసే పనులలో వాటర్ ట్యాంక్ నిర్మాణం పనులను, వీధి విక్రయస్తులు తీసుకున్న రుణాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం వర్ధన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించి, ఆయుష్మాన్ భారత్ గురించి ఏ విదంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతున్నాయో మున్సిపల్ కమీషనర్ ఇ.సుధీర్ కుమార్ వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ,ఆసుపత్రి సూపరిడెంట్ రాంమూర్తి,మెప్మా ఏడిఎంసి వహిదా,మున్సిపల్ అధికారులు,రిసోర్స్ పర్సన్ లు,తదితరులు పాల్గొన్నారు.

# దళిత మార్కెట్ చైర్మన్ పట్ల వివక్షత ఎందుకు...?

◆అగ్రహారం వ్యక్తిత్వం చేసిన దళిత సంఘాలు...

◆వివక్షత సహించ బోమన్నా.. రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్...

వర్ధన్నపేట/నవంబర్ 29(జర్నలిస్ట్ వార్త ): దళిత మార్కెట్ చైర్మన్ పట్ల కాంగ్రెస్ నాయకులు వివక్షత చూపిస్తున్నారని దళిత సంఘాలు, సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ అగ్రహారం వ్యక్తిత్వం చేశారు. శుక్రవారం వర్ధన్నపేట మండలం లో వారు మాట్లాడుతూ దళిత మార్కెట్ చైర్మన్ పట్ల వివక్షత చూపుతున్న కాంగ్రెస్ నాయకుల తీరు బాగాలేదని, మాదిగ జాతికి చెందిన వ్యక్తి కావడం వల్లనే కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్రవర్ణాల నాయకులు వర్ధన్నపేట మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్యకు తెలియకుండా సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం కాంగ్రెస్ పార్టీ ల అగ్రవర్ణాల దురంకారానికి నిదర్శనమన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన సంక్షేమ పథకాల ప్రారంభోత్సవానికి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక శఎమ్మెల్యే లేక అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు చేయవలసిన ప్రభుత్వ




చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎలాంటి ప్రభుత్వ హెూదా లేని కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్రవర్ణ నాయకులు పంపిణీ చేయడం అగ్రవర్ణాల ఆధిపత్యానికి ఇదొక నిదర్శమని అన్నారు. వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా దళిత వర్గం చెందిన నరుకుడి వెంకటయ్య కు దళితుడనే వివక్షత చూపుతూ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా చెక్కులు పంపిణీ చేసిన అధికారులపై, ఎలాంటి ప్రజాప్రతినిధులు కాకుండా చెక్కులు పంపిణీ చేసిన అధికారులను గుర్తించి తక్షణమే వారిపై వరంగల్ జిల్లా కలెక్టర్ వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిక్ కేసు నమోదు చేయవలసిందిగా డిమాండ్ చేశారు. వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దళితులక రిజర్వేషన్ కావడంతో దళిత సామాజిక వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరుకుడి వెంకటయ్యను స్థానిక వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు కాంగ్రెస్ పార్టీ నరుకుడు వెంకటయ్య పార్టీకి చేసిన సేవలను గుర్తించి వర్ధన్న మార్కెట్ చైర్మన్ గా నియమించడమే కాకుండా ప్రభుత్వ కార్యక్రమములో చురుగ్గా పాల్గొంటున్న మార్కెట్ చైర్మన్ ను కించపరిచే విధంగా ప్రోటోకాల్ పాటించకుండా మార్కెట్ కమిటీ చైర్మన్ పట్ల వివక్షత చూపుతూ అవమానపరిచే విధంగా వ్యవహరించిన కాంగ్రెస్ పార్టీ అగ్రవర్ణాల నాయకుల విధానాలను దళిత ప్రజాసంఘాల అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండించడమే కాకుండా వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు దళిత నాయకుల పట్ల దళిత ప్రజా ప్రతినిధుల పట్ల వ్యవహార శైలిపై స్థానిక వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తక్షణమే జోక్యం చేసుకొని వర్ధన్నపేట మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య కు ప్రభుత్వ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో జరిగిన అవమానానికి బాధ్యులైన కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్రవర్ణాలపై చర్యలు తీసుకోకపోతే వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయడమే కాకుండా రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని హెచ్చరించారు. నియోజకవర్గం లో ఇలాంటి సంఘటనలు పునరువృత్తం కాకుండా చూడవలసిన బాధ్యత వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఉందని ఆయన గుర్తు చేశారు.

# గోల్డ్,బ్రింజ్ మెడల్స్ సాధించిన విద్యార్థులను

## -అభినందించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

హనుమకొండ/నవంబర్29(జర్నలిస్ట్ వార్త): స్టేట్ లెవల్ బాక్సింగ్ పోటీలలో గోల్డ్,బ్రింజ్ మెడల్స్ సాధించిన విద్యార్థులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అభినందించారు. శుక్రవారం హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గోల్డ్, బ్రింజ్ మెడల్స్ సాధించిన విద్యార్థులు ఎమ్మెల్యే నాగరాజు ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈనెల 23,24తేదీలలో హైదరాబాద్ లోని




లాలాగూడలో నిర్వహించిన ఎస్ జి ఎఫ్ ఐ రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలలో వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని హసన్ పర్తి ప్రభుత్వ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి చెంగల లక్ష్మణ్ చారి గోల్డ్ మెడల్ సాధించటమే కాకుండా డిసెంబర్ లో ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు అండర్ -17 విభాగంలో ఎంపికయ్యారు.అదేవిదంగా జన్ను నిషాంత్ బ్రింజ్ మెడల్ సాధించగా ఇరువురు విద్యార్థులకు ఎమ్మెల్యే శాలువా కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల ఏం అవసరం ఉన్న తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అలాగే హాసన్ పర్తి మండల పరిధిలో ఇండోర్ స్టేడియం ఏర్పాటు కోసం స్థల సేకరణ చేయటం జరుగుతుందన్నారు.క్రీడాకారుల కోసం తన స్వంత నిధుల నుంచి క్రీడా సామాగ్రిని అందిస్తానని తెలిపారు.అలాగే విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దిన కోచ్ (పి.ఈ.డి) పార్థసారథి,ప్రిన్సిపాల్ రమాదేవిలను అభినందించారు.ఈ కార్యక్రమంలో 66వ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్,చాడ బాక్సింగ్ అసోసియేషన్ వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు సుభాష్ రెడ్డి,నాయకులు నర్సింహులు, వెంకటస్వామి,శ్రీనివాస్,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# చర్చనీయాంశంగా మారిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ!

## కాంగ్రెస్ నాయకుల వైఖరిని ఖండిస్తున్న కుల,ప్రజా సంఘాలు

వర్ధన్నపేట/నవంబర్ 29(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మండలం లోని సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీచర్చనీయాంశంగా మారింది. దళితుడు మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఉండడం ఇష్టం లేదోమో అందుకే అగ్రవర్ణ కులాలకు చెందిన నాయకులు ఓ దళిత మార్కెట్ కమిటీ చైర్మన్ పట్ల వివక్ష చూపుతున్నారు. మండలం లోని కాంగ్రెస్ నాయకుల వైఖరిని ఖండిస్తున్న కుల,ప్రజా సంఘాలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం వర్ధన్నపేట పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి మరుపట్ల, అంజయ్య,కార్యదర్శి ఈరెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దళితులకు రిజర్వ్ కావడంతో దళిత సామాజిక వర్గానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరుకుడు వెంకటయ్యను స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆయన చేసిన సేవలను గుర్తించి నియమించగా ఇటీవలే ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కొంతమంది అగ్రవర్ణాల నాయకులు మాత్రం ప్రోటోకాల్ పాటించకుండా దళిత మార్కెట్ కమిటీ చైర్మన్ పట్ల తీవ్ర వివక్ష చూపుతూ అవమానపరిచే విధంగా వ్యవహరించడాన్ని మండల ప్రజలు,ప్రజా సంఘాలు,కుల సంఘాలు ఖండిస్తున్నాయని అన్నారు.గురువారం కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ కు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసి దళిత మార్కెట్ చైర్మన్ పట్ల వివక్ష చూపడం తీవ్ర చర్చనియాంశంగా మారిందన్నారు.మండలంలోని పలు గ్రామాల్లో చెక్కులు పంపిణీ చేయడమే గాక మార్కెట్ కమిటీ చైర్మన్ స్వగ్రామంలో సైతం ఆయనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తామే అన్ని అన్నట్లుగా వ్యవహరించి చెక్కులు పంపిణీ అవమానించారని మార్కెట్ కమిటీ చైర్మన్ ను అవమానించడమేనని అన్నారు.సదరు నాయకుల వ్యవహార శైలిపై స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.కాంగ్రెస్ నాయకులు తమ వైఖరిని మార్చుకోకపోతే మండలంలో దళితుల నుండి తీవ్ర వ్యతిరేకతను కాంగ్రెస్ పార్టీ మూటకట్టుకునే పరిస్థితి ఎదురుకాక తప్పదని దళిత సంఘాల నాయకులు హెచ్చరిస్తున్నారు.

# రైతు వేదికలో నిర్వహించు రైతు పండుగకు రైతులకు ఆహ్వానం

వరంగల్ బ్యూరో, నవంబర్ 29,(జర్నలిస్ట్ వార్త): రేపు రైతు పండుగ కార్యక్రమాన్ని మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహించనున్నారని జిల్లా వ్యవసాయ అధికారి కే. అనురాధ తెలిపారు. ఈ రైతు పండుగకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరుకానున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో భాగంగా రేపు మధ్యాహ్నం 4 గంటలకు రైతులను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతారు. ఇట్టి కార్యక్రమాన్ని రాష్ట్రంలోని అన్ని రైతు వేదికల ద్వారా టెలికాస్ట్ చేయబడుతుంది. అందువల్ల వరంగల్ జిల్లా



ప్రజాప్రతినిధులకు, రైతులందరికీ ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆహ్వానం పలుకుతూ, సంబంధిత మండల రైతు వేదికలలో నిర్వహించు రైతు నేస్తం, మధ్యాహ్నం 1-30 గంటలకు సంబంధిత మండల రైతు వేదికకు హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# వర్ధన్నపేట లో నూతన కెనరా బ్యాంకు నూతన బ్రాంచ్ ప్రారంభం

వర్ధన్నపేట/నవంబర్29(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట లో నూతనంగా కెనరా బ్యాంక్ ను శుక్రవారం బ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కెఎస్ మాధవి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కెనరా బ్యాంకు సేవలను వర్ధన్నపేట పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా ఏర్పాటు చేసిన కెనరా బ్యాంకు వర్ధన్నపేట ఏర్పాటు చేయడం సంతోషం మని తెలిపారు. వరంగల్ రీజియన్ లో ఈ శాఖతో కలిపి మొత్తం 48 బ్రాంచ్ లు ఉన్నాయని తెలిపారు.కెనరా బ్యాంకు సేవలను పట్టణంతోపాటు వివిధ గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.అన్ని రకాల ఖాతాలతో పాటు,ఋణ సౌకర్యం, డిజిటల్



బ్యాంకింగ్,తదితర సేవలను వినియోగించుకొని బ్యాంకు అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఖాతాదారులకు బ్రాంచ్ లో ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఖాతాదారులు బ్యాంకును ఆదరించి



సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ మేనేజర్ మైలారప్ప, బ్యాంకు మేనేజర్ సుధీర్ కుమార్,సిబ్బంది నవీన్, సాయిప్రభల్ల, సందీప్, సలీం,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల నిర్వహణ పారదర్శకంగా ఉండాలి

## -డిఆర్డిఓ పిడి కౌసల్య దేవి.




రాయపర్తి/నవంబర్ 29(జర్నలిస్ట్ వార్త):ఉపాధి హామీ పనుల నిర్వహణ పారదర్శకంగా, ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని డి ఆర్ డి ఓ పి డి కౌసల్యా దేవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా ఏప్రిల్ 1- 2023 నుండి మార్చ్ 31- 2024 చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ పిడి కౌసల్య దేవి మాట్లాడుతూ ఉపాధి హామీ పనులలో ఎలాంటి అవకతవకలు జరిగిన ఉపేక్షించేది లేదని అన్నారు. ఏడు కోట్ల రూపాయలతో చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ నివేదిక చేపట్టడం జరిగిందని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక%శీ% పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ పథకాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ క్యూ పుష్పలత, డిఆర్డిఏ సూపర్డెంట్ రమేష్, ఏవివో మాధవి,ఎంపీడీవో జి కిషన్ నాయక్, ఏపీవో కుమార్ గౌడ్, ఎంపీవో పూచన ప్రకాష్, ఎస్ టి ఏం సాయి, జ్ఞానేందర్, ఎస్ఆర్పి రమేష్, ఈసీ ప్రవీణ్, పంచాయతీరాజ్ ఇంజనీర్ కిరణ్ కుమార్, శ్రీ ప్రియ, టిఏలు సుధాకర్, సురేష్,,వివిధ శాఖల అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సామాజిక తనిఖీ బృందం తదితరులు పాల్గొన్నారు.

# చదువు అనే ఆయుధం తో భవిష్యత్తును మార్చుకోవాలి

## -వాక్ ఫౌండేషన్ ద్వారా సీసీ కెమెరాల ఏర్పాటు -డాక్టర్ వన్నాల వెంకటరమణ

ప్రజా పక్షం /వర్ధన్నపేట: చదువు అనే ఆయుధం తో భవిష్యత్తును మార్చుకోవాలని వాక్ ఫౌండేషన్ డాక్టర్ వన్నాల వెంకటరమణ అన్నారు. శుక్రవారం వాక్ ఫౌండేషన్ ద్వారా ఇల్లంద సర్కారు బడికి సీసీ కెమెరాలను డాక్టర్ వన్నాల వెంకటరమణ ఏర్పాటు చేపించారు. వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామ ప్రభుత్వ పాఠశాలలో వర్జన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు కుమారులు డాక్టర్ వన్నాల వెంకటరమణ ఇల్లంద సర్కారు బడి వజ్రోత్సవ వేడుకల కమిటీ అభ్యర్ధన మేరకు వాక్ ఫౌండేషన్ ద్వారా పాఠశాలకు సీసీ కెమెరాలను ఏర్పాటుకు సహకారం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ పాఠశాలకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా పేద విద్యార్థులకు సేవ చేసే అవకాశం కలిగిందని వారన్నారు.ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులు మంచి



శిక్షణ కలిగి అనేక పోటీ పరీక్షలను ఎదుర్కొని ఉపాధ్యాయ వృత్తిని చేపడుతున్నారని వారి ద్వారా జ్ఞానాన్ని పొంది మీ భవిష్యత్తును మార్చుకోవాలని,నేటి బాలలే రేపటి పౌరులని దేశం యొక్క భవిష్యత్తు ఈ భావిభారత పౌరులపైనే ఆధారపడి ఉంటుందని మీరే దేశానికి పునాదులని విద్యార్థులను చైతన్యపరిచారు. పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష సమయంలో అవసరమగు సామాగ్రిని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.పాఠశాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. వాక్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న వివిధ సేవా కార్యక్రమాలలో ఒకటైన వృద్ధులు,వికలాంగులు, నిరుపేదలైన వితంతువులకు ఒక్కొక్కరికి 10 కిలోల సన్న బియ్యాన్ని ప్రతినెల అందిస్తూ పేదలకు అండగా నిలుస్తున్నారని ఈ చుట్టుపక్కల గ్రామాలైన ఇల్లంద కట్ర్యాల,నల్లబెల్లి,వర్ధన్నపేట,రాయపర్తి మండలంలోని ఊకల్లు గ్రామాలలో సుమారు 600 ల మంది పేదలకు ప్రతినెల ఒక్కొక్కరికి 10 కిలోల బియ్యాన్ని అందిస్తున్నారని తెలిపారు.అలాగే అనేక ధార్మిక కార్యక్రమాలకు దాతృత్వాన్ని చాటుకుంటారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ, ఉపాధ్యాయ బృందం, సర్కారు బడి వజ్రోత్సవ వేడుకల కమిటీ సభ్యులు కార్యక్రమంలో పాఠశాల వజ్రోత్సవ కమిటీ నుండి ఎద్దు సత్యనారాయణ, రాయపురపు కుమారస్వామి, పెంచికల కుమారస్వామి,పోషాల వెంకన్న, నాంపల్లి యాకయ్య, గుంటి కుమారస్వామి ,ఊట్ల పెద్దిరెడ్డి, అనవాస ప్రేమ్ ప్రసాద్,బొల్లం కుమారస్వామి, సంజీవ,జోగుల సంపత్,అనిల్,మహారాజ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిని అభినందించిన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి నరేందర్ రెడ్డి



వర్ధన్నపేట/నవంబర్ 29(జర్నలిస్ట్ వార్త): విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే వైజ్ఞానిక పరిజ్ఞానం కలిగి ఉండాలని,దీనితో వివిధ అద్భుత ఆవిష్కరణలకు నాంది పలకాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి నరేందర్ రెడ్డి స్థానిక పాఠశాలలో విద్యార్థిని ఇన్స్పైర్ అవార్డు ఎంపికైన సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు నిష్ణాతులైన ఉపాధ్యాయులచే పరిజ్ఞానాన్ని అందిస్తూ,అందులోని విషయాలను సమగ్రంగా తెలుపుతున్నామని చెప్పారు. విద్యార్థుల్లో దాగిన ప్రతిభను వెలికితీస్తూ వారికి అన్ని రకాలుగా ప్రోత్సాహం అందించడమే కాకుండా విజయం సాధించడమే లక్ష్యంగా ప్రోత్సాహం అందిస్తూ వారిని విజేతలుగా చేస్తున్నామని చెప్పారు.సైన్స్ లోని విషయాలు సంపూర్ణంగా నేర్చుకున్న వారు వివిధ రకాల అవకాశాలను మెరుగుపరచడమే కాకుండా సమాజంలో ప్రత్యేక గుర్తింపు సాధిస్తారని చెప్పారు.సైన్స్ యొక్క పరిజ్ఞానం పట్ల ప్రతి ఒక్కరికి కనీస అవగాహన ఉండడంతో సమాజాభివృద్ధిలో పాత్ర పోషించినవారవుతారని అన్నారు.ఈ క్రమంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇన్స్పైర్ అవార్డ్స్ పథకానికి పాఠశాలకు చెందిన వి.రిస్మిత 10వతరగతి,అద్భుతమైన ఆలోచనతో రూపొందించిన గార్బేజ్ కలెక్షన్ సైక్లింగ్ నమూనా ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని,వివిధ స్థాయిలో ప్రదర్శనకై నగదు గెలుచుకున్నదని తెలిపారు. విద్యార్థులకు భవిష్యత్తులో మరింత చేయూత ఇస్తూ వివిధ స్థాయిలో నిర్వహింపబడే ప్రదర్శనకు ప్రోత్సాహం అందించి జాతీయస్థాయిలో రాణించే విధంగా ప్రణాళిక రూపొందిస్తామని పేర్కొన్నారు. ఎంపికైన సందర్భంగా సందర్భంగా విద్యార్థినికి పుష్పగుచ్చంతో పాటు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,విద్యార్థులు,పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



రాయపర్తి/నవంబర్ 29 (జర్నలిస్ట్ వార్త): మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు దూరిశెట్టి కుమారస్వామి- వరమ్మ దంపతుల కూతురు అక్షిత - అనిల్ కుమార్ ల వివాహ వేడుకలో శుక్రవారం పాలకుర్తి ఎమ్మెల్యే మామీదాల యశస్విని రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్,యూత్ మండల అధ్యక్షుడు మహిముద్,మండల నాయకులు మచ్చ నిలయ్య,నర్సింహ మూర్తి, గారే భిక్షపతి,యాకూబ్ నాయక్,వీరాస్వామి,ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

# నల్లబెల్లి గ్రామంలో శ్రీ అభయాంజనేయస్వామి ఆలయ పునఃప్రతిష్టా ప్రారంభోత్సవం



వర్ధన్నపేట/నవంబర్ 29(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మండలంలోని నల్లబెల్లి గ్రామంలో శ్రీ అభయాంజనేయస్వామి ఆలయ ప్రారంభోత్సవం శుక్రవారం అంగరంగ ఆలయ ప్రధాన అర్చకులు త్రిపురారి కిషోర్ శర్మ తెలంగాణ రాష్ట్ర బ్రహ్మణసంఘం అధ్యక్షులు వెన్నంపల్లి జగన్ మోహన్ శర్మ ,అన్నవజ్జల రాంబాబు శర్మ వేదమంత్రాలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ కమిటీ హనుమాన్ భక్తుల గ్రామస్థుల ఆధ్వర్యంలో పునఃప్రారంభించి వేడుకలను ఘనంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీతారామ లక్మణ ఆంజనేయసమేత పంచలోహ విగ్రహాలను అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రతిష్ఠించాడం జరిగిందని తెలిపారు. అంజనేయస్వామి వారికి పంచలోహంతొ చేసిన తొడుగు అందించమన్నారు. ఈకార్యక్రమానికి గ్రామస్థులు తమకుతోచిన విరాళాలను అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు.గ్రామంలో స్వామి వారు చాలా రోజులుగా పూజలకు నోచుకోకుండా ఉండడం వల్ల హనుమాన్ భక్తులు కలతచెంది మళ్ళీ దేవాలయం పునఃప్రారంభించాలని గ్రామ ప్రజలతొ మాట్లాడి విరాళాలను సమకూర్చామని తాము అనుకున్నదానికంటే భక్తులు గ్రామప్రజలు సహకరించారని హనుమాన్ భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం భాగంగా వాస్తుపూజ మోగిని పూజ అనంతరం చందన అలంకరణ హోమం పూర్ణాహుతి. రంగనాథ్ ఆర్కెస్ట్రా నర్సంపేట వారిచే భజన కార్యక్రమాలు ఎన్ సి ఎన్ డ్యాన్స్ ఆకాడమి వారిచే నృత్య ప్రదర్శన మహాఅన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విరాళాలు ఇచ్చిన సుమారు వందమందికి విరాళాదాతలకు బహుమతులు, శాలువాతొ సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామశివాలయ అర్చకులు ఎస్ పి ప్రవీణ్ హనుమన్ భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తమ భక్తిశ్రద్ధలను చాటుకున్నారు.

# ఉపాధి హామీ పనుల నిర్వహణ పారదర్శకంగా ఉండాలి

## -డిఆర్డిఓ పిడి సంధ్యారాణి



రాయపర్తి/నవంబర్ 29(జర్నలిస్ట్ వార్త):ఉపాధి హామీ పనుల నిర్వహణ పారదర్శకంగా, ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని డి ఆర్ డి ఓ పి డి సంధ్యారాణి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా ఏప్రిల్ 1- 2023 నుండి మార్చ్ 31- 2024 చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ పిడి సంధ్యారాణి మాట్లాడుతూ ఉపాధి హామీ పనులలో ఎలాంటి అవకతవకలు జరిగిన ఉపేక్షించేది లేదని అన్నారు. ఏడు కోట్ల రూపాయలతో చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ నివేదిక చేపట్టడం జరిగిందని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక%శీ% పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ పథకాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి కిషన్ నాయక్, ఏపీవో కుమార్ గౌడ్, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సామాజిక తనిఖీ బృందం తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శ



రాయపర్తి/ నవంబర్ 29(జర్నలిస్ట్ వార్త): మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారుడు పోలినేని శ్యాం సుందర్ రావు ఇటీవల గుండె పోటుతో మరణించగా శుక్రవారం వారి దశ దిన కర్మ లో పాల్గొని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్ర సరితరవీందర్ రెడ్డి, చిట్యాల వెంకటేశ్వర్లు, సత్యనారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే వివరాల నమోదు వేగవంతం చేయాలి

## - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా





వరంగల్ బ్యూరో, నవంబర్ 29,(జర్నలిస్ట్ వార్త): సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాల నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. శుక్రవారం వరంగల్ జిల్లా బొల్లి కుంట వాగ్దేవి కళాశాలలో, వరంగల్ మహానగర పాలక సంస్థ ఆవరణలో గల మెప్మా భవనంలో కొనసాగుతున్న ఆన్లైన్ నమోదు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించి, సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివరాలను పారదర్శకంగా నమోదు చేయాలని, ఆన్లైన్లో నమోదు చేసే సమయంలో తప్పులు లేకుండా దరఖాస్తులలోని వివరాలను క్షుణ్ణంగా ఒకటికి రెండుసార్లు సరిచూసుకొని నమోదు చేయాలని ఆపరేటర్లను సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ఎంపీడీవో కార్యాలయాల్లో ఆయా మండలానికి సంబంధించిన కుటుంబ సర్వే వివరాలు నమోదు చేయడంతో పాటు నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయాల్లో, మహానగర పాలక సంస్థ పరిధిలోని వరంగల్ జిల్లాకు సంబంధించిన వివరాలను బొల్లి కుంటలోని వాగ్దేవి కళాశాల, జి డబ్ల్యు ఎం సి లోని మెప్మా భవనం, ఏనుమాముల మార్కెట్ యార్డ్ భవన ప్రాంతాలలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి, ముఖ్య ప్రణాళిక అధికారి గోవింద రాజన్ , ఉప కమిషనర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దీక్ష దివస్' కార్యక్రమానికి తరలిన బి ఆర్ ఎస్ శ్రేణులు

## - జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించిన మాజీ మంత్రి.



రాయపర్తి/నవంబర్ 29 (జర్నలిస్ట్ వార్త):వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నగరం లోని నాని గార్డెన్స్ లో శుక్రవారం 'దీక్ష దివస్' కార్యక్రమాన్నీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మండలం లోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు బైక్ లపై మండల కేంద్రానికి చేరుకున్నారు.ఈ ర్యాలీని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రాయపర్తి మండల కేంద్రంలో ప్రారంభించి బులెట్ పై ర్యాలీగా వరంగల్ కు కార్యకర్తలతో పాటు వెళ్లి 'దీక్ష దివస్' లో పాల్గొన్నారు.ఈ ర్యాలీలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి,మాజీ ఎంపిపి జినుగు అనిమిరెడ్డి,మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్,రైతు బందు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు,ప్రధాన కార్యదర్శి పూస మధు,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,మాజీ ఎంపిటిసి ఐత రాంచందర్,ముద్రబోయిన సుధాకర్,చందు రాము యాదవ్,ఎల్లస్వామి,సింహాద్రి,ఎండి అక్బర్,గుడ్ల గురునాధం తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారికి ఆశీర్వదించిన బిల్లా సుధీర్ రెడ్డి




రాయపర్తి/నవంబర్ 29(జర్నలిస్ట్ వార్త):మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు ఎండీ మోహినొద్దీన్ కుమార్తె మొదటి పుట్టినరోజు వేడుకలో శుక్రవారం బిఆర్ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,సోషల్ మీడియా అధ్యక్షుడు అశ్రఫ్ పాషా,యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి,ఎండీ మన్నాను తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కులో అభివృద్ధి పనులు చేపట్టండి

## - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

### - టెక్స్ టైల్ పార్కులో నాలా పనుల బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశం - యంగ్ వన్ ప్రతినిధులతో సమావేశం



**వరంగల్ బ్యూరో, నవంబర్ 28,(జర్నలిస్ట్ వార్త):** కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కులో చేపట్టాల్సిన పనులను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పరిశీలించారు. శుక్రవారం కాకతీయ మేఘా టెక్స్ టైల్ పార్క్ లో కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పర్యటించి, కొనసాగుతున్న చేపట్టాల్సిన పనులను అధికారులను అడిగి తెలుసుకొని, వేగవంతంగా పూర్తి చేయుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ గత జూన్ నెలలో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు ను ముఖ్యమంత్రి సందర్శించి, సూచించిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి, భూ నిర్వాసితులకు పట్టా సర్టిఫికెట్ల జారీ చేయాల్సిన అవసరం ఉందని ఇట్టి నేపథ్యంలో నిర్వాసితుల ప్లాట్లను సందర్శించి, వారికి అందజేసే స్థలాలు (ప్లాట్లు) ప్రాంతం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ పాఠశాల భవనాల నిర్మాణాలకు స్థల పరిశీలన చేసిన తరుణంలో కలెక్టర్ పరిశీలించారు. భారీ వర్షాలు కురిసే నేపథ్యంలో బొల్లికుంట (పైనుండి) నుండి వచ్చే వరద (వర్షం) నీరు సంగెం శాయంపేట శివారు టెక్స్టైల్ పార్క్ మీదుగా నాలా నుండి ఎలుగురు రంగం పేట కు వెళ్ళడం జరుగుతుందని, టెక్స్టైల్ పార్క్ లో వరద నీరు చేరకుండా అట్టి నాలాను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.160 కోట్లు విడుదల చేసిన నేపథ్యంలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారితో కలిసి కలెక్టర్ పరిశీలించి, పనులను వెంటనే ప్రారంభించాలని ఇంజనీరింగ్ ఆదేశించారు. దక్షణ కొరియా కు చెందిన యంగ్ వన్ కంపెనీ నిర్వహిస్తున్న పనులను పరిశీలించి, కంపెనీ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ పాల్గొని వారికి అవసరమగు వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు. లేఅవుట్ కు సంబంధించిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జోనల్ మేనేజర్ ను ఈ సందర్భం గా కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ సత్యపాల్ రెడ్డి, జోనల్ మేనేజర్ అజ్మీరా స్వామి, ఇరిగేషన్ డిఈఈ సునీత, తహసీల్దార్ రియాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# అదుపు తప్పి హైవే బ్రిడ్జి అంచుకు ఆర్టీసీ బస్సు

హైదరాబాద్,నవంబర్ 29 (జర్నలిస్ట్ వార్త): జాతీయ రహదారి 161పై ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం కన్సాన్ పల్లి దగ్గర శుక్రవారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 60 మంది ప్రయాణికులు ఉన్నారు. అయితే బస్సు బ్రిడ్జి రెయిలింగ్ పైకి ఎక్కి ఆగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాద సమాచారం అందిన వెంటన పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. గాయపడిన ప్రయాణికులను జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందని అన్నారు. ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడిన ప్రయాణికులను వేరే బస్సుల్లో వారి గమ్య స్థానాలకు చేర్చారు.

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయండి

## - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా - ఎంజీఎం ఆసుపత్రి ఆవరణలో అభివృద్ధి పనుల పరిశీలన













వరంగల్ బ్యూరో, నవంబర్ 29,(జర్నలిస్ట్ వార్త): వరంగల్ నగరంలో ఎం జీ ఎం ఆసుపత్రిలో రోగుల సౌకర్యార్థం చేపడుతున్న అభివృద్ధి, మరమ్మత్తు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఎంజీఎం ఆసుపత్రి ఆవరణలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కలెక్టర్ సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రి ఆవరణలో కొనసాగుతున్న ఇందిరమ్మ క్యాంటీన్ నిర్మాణ పనులను పరిశీలించి, ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సౌకర్యవంతం గా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.అనంతరం ఆసుపత్రి ఆవరణలో నూతనంగా నిర్మించిన 6 ఓపి రిజిస్ట్రేషన్ కౌంటర్లను కలెక్టర్ పరిశీలించారు. ఇటీవల పునరుద్ధరించి, సుందరీకరించిన పేషెంట్ వెయిటింగ్ హాలు, వయోవృద్ధుల కోసం నిర్మించిన ఓపి గదితోపాటు రోగుల అవసరార్థం నిర్మించిన మూత్రశాలలను పరిశీలించిన కలెక్టర్ త్వరగా రోగులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. డయాలసిస్ విభాగంలో నీటి కొరత వల్ల డయాలసిస్ జరగడం లేదని కలెక్టర్ దృష్టికి రోగులు తీసుకువెళ్లగా స్పందించిన కలెక్టర్ బోర్ వెల్ తో పాటు పైప్ లైన్ వేయించడం జరిగిందని ఇందుకు సంబంధించిన నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి తక్షణమే డయాలసిస్ ప్రక్రియ మొదలు పెట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సూపరిండెంట్ డా.కిషోర్ కుమార్, ఆర్ ఎం ఓ లు మురళి, శ్రీనివాస్, శశి, డి ఎంసీ రేణుక తహసిల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో ఉద్రిక్తత

### బీఆర్ఎస్ జెండాలను తొలగించిన గ్రామ పంచాయతీ అధికారులు



ములుగు,నవంబర్ నవంబర్ 29 (జర్నలిస్ట్ వార్త): ములుగు జిల్లా కేంద్రంలో ఉద్రిక్తత ఏర్పడింది. దీక్షా దివస్ నేపథ్యంలో టౌన్‌లోని బస్టాండ్ నుంచి సాధన స్కూల్ వరకు జాతీయ రహదారి డివైడర్‌కు ఇరువైపులా బీఆర్ఎస్ నాయకులు బీఆర్ఎస్ జెండాలు, తోరణాలు కట్టారు. అయితే అనుమతి లేకుండా జెండాలు పెట్టారనే కారణంతో శుక్రవారం తెల్లవారుజామున గ్రామపంచాయతీ అధికారులు తొలగించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు అక్కడి చేరుకుని.. సిబ్బందిని అడ్డుకున్నారు. దీంతో వారు తోరణాలను తొలగించడాన్ని ఆపేశారు. ఈ క్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి, పార్టీ నాయకులు పోరిక గోవింద్ నాయక్, విజయరామ్ నాయక్, పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్ మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది. ప్రభుత్వానికి, మంత్రి సీతక్కకు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. బీఆర్ఎస్ జెండాలు, కేసీఆర్ ఫొటోల తొలగింపుపై తెలంగాణ వాదులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు వస్తే బ్యానర్లు ఉంటయి, రాహుల్ గాంధీ వస్తే బ్యానర్లు ఉంటయి, సీఎం సోదరుల పుట్టిన రోజు బ్యానర్లు ఉంటయి, డిప్యూటీ సీఎం భార్య బ్యానర్లు ఉంటయి. వీళ్లకు పర్మిషన్లు ఉండవు, ఆంక్షలు ఉండవు. కానీ తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన కేసీఆర్ ఆమరణ దీక్ష రోజైన దీక్షా దివస్ బ్యానర్లు మాత్రం తొలగిస్తారా అని మండిపడుతున్నారు. తెలంగాణకు అడ్డం పడ్డోళ్లకు తెలంగాణలో చోటుంటది కానీ, రాష్ట్రాన్ని సాధించిన తొలి సీఎంకి చోటు లేదా అని ప్రశ్నిస్తున్నారు.

# సీఎం కప్ ను విజయవంతంగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



వరంగల్ బ్యూరో, నవంబర్ 29,(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎంకప్ 2024 ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ చాంబర్స్ లో సీఎం కప్-2024 నిర్వహణపై అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కప్ ను గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో వివిధ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. వచ్చే నెల (డిసెంబర్) 7, 8 వ తేదీల్లో గ్రామస్థాయిలో, 10 నుండి 12వ, తేదీ వరకు మండలాల్లో, డిసెంబర్ 16 నుండి 21వ, తేదీ వరకు జిల్లాస్థాయిలో వాలీబాల్, యోగ, అథ్లెటిక్స్, పేరా గేమ్స్, ఖోఖో, ఫుట్బాల్, బ్యాడ్మింటన్, రెజ్లింగ్, హ్యాండ్ బాల్, సైక్లింగ్, టేబుల్ టెన్నిస్, లాండ్ టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, ఆర్చేరి, చెస్, జూడో, బేస్బాల్, నెట్ బాల్, సాఫ్ట్ బాల్, జిమ్నాస్టిక్స్ , కరాటే , టైక్వాండో, హాకీ, బాక్సింగ్, కిక్ బాక్సింగ్, బాస్కెట్బాల్, స్విమ్మింగ్, షూటింగ్, స్క్వాష్, బిలియర్స్, షూటింగ్ తదితర క్రీడల్లో షెడ్యూల్ ప్రకారం క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులను భాగస్వామ్యులను చేయాలని, నిష్పక్షపాతంగా ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేసి, రాష్ట్రంలో వరంగల్ జిల్లాను అగ్రగామిగా నిలిచేలా చూడాలన్నారు. వరంగల్లోని ఓసిటీ స్టేడియం, చింతల్ మైదానంలో, దేశాయిపేట లోని సీకేఎం కళాశాల మైదానం తదితర ప్రాంతాల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తున్న నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డీసీపీ రవీందర్, డి ఎం హెచ్ ఓ సాంబశివరావు, డి వై ఎస్ ఓ సత్యవాణి, డిపిఓ కల్పన, ఉప కమిషనర్ కృష్ణారెడ్డి, సి ఎం హెచ్ ఓ డాక్టర్ రాజిరెడ్డి, జడ్పీ సీఈవో రామిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపులి దాడిలో మహిళ మృతి



ఆసిఫాబాద్,నవంబర్ 29 (జర్నలిస్ట్ వార్త): కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పులి దాడిలో మహిళ మృతిచెందింది. శుక్రవారం ఉదయం కాగజ్‌నగర్ మండలం నజ్రుల్ నగర్‌లో వ్యవసాయ పనులకు వెళ్తుండగా మహిళపై పులి దాడి చేసింది. దీంతో ఆమె తీవ్రంగా గాయపడింది. తోటి కూలీలు కేకలు వేయడంతో అది పారిపోయింది. వెంటనే ఆమెను దవాఖానకు తరలించారు. అయితే ఆమె అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలిని గన్నారం వాసి మోర్లె లక్ష్మీగా (21) గుర్తించారు. మృతదేహంతో కాగజ్‌నగర్ అటవీ కార్యాలయం ముందు ఆమె బంధువులు ధర్నాకు దిగారు. తమకు న్యాయం చేయాలని ఆందోళన చేస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా, ఆసిఫాబాద్ జిల్లాలో గత కొన్ని రోజులుగా పెద్దపులి కలకలం సృష్టిస్తున్న విషయం తెలిసిందే. గురువారం ఉదయం వాంకిడి మండలంలోని సోనాపూర్ అటవీ ప్రాంతంలో పశువుల మందపై దాడిచేసింది. తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దుల్లో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు వెల్లడించారు. గత ఆదివారం కూడా మండలంలోని దాబా, బండకాస గ్రామంలో కోర్ డోబ్రాలొద్ది ప్రాంతంలో ఆవుల మందపై పులిదాడి చేసింది. ఈ దాడిలో ఒకఆవు మృతిచెందగా మరో రెండుఆవులకు తీవ్ర గాయాలు అయ్యాయి. బండకాస గ్రామానికి చెందిన పశువుల కాపరి సోయం బాబురావు ఆదివారం మధ్యాహ్నం గ్రామసమీపం లో పశువులను మేతకు తీసుకువెళ్లాడు. మధ్యాహ్నం పులి పశువుల మందపై దాడిచేసింది. పశువుల కాపరి పులిని చూసి భయందోళనకు గురై గ్రామస్థులకు సమాచారం అందించారు. గ్రామస్థులు అటవీశాఖ అధికారులకు సమా చారం అందించారు. అనంతరం వారు వచ్చి ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టారు. పులి పశువుల మందైప దాడి చేయడంతో సమీపప్రాంతాల గిరిజన రైతులు భయాందోళకు గురవుతున్నారు.

# చల్లంగ చూడమ్మ ఎల్లమ్మ తల్లి

- -ఇల్లందలో కన్నుల పండుగగా బోనాల పండుగ
- -భక్తి శ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు
- కార్తీక మాసంలో ఎల్లమ్మతల్లి బోనాల పండుగ
- -భారీగా తరలి వచ్చిన భక్తజనం
- -అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ముదిరాజులు








వర్ధన్నపేట/నవంబర్29(జర్నలిస్ట్ వార్త): కార్తీక మాసంలో ఎల్లమ్మతల్లి బోనాల పండుగను ముదిరాజ్ లు అంగరంగ వైభవంగా,భక్తి శ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి జరుపుకున్నారు. శుక్రవారం వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో ముదిరాజ్ కుల సభ్యులందరూ కలసి ఎల్లమ్మ తల్లి బోనాల పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కులపెద్దలు సుంకరి సాంబయ్య, పిట్టల భాస్కర్,కొండ ఉప్పలయ్య,పిట్టల కుమారస్వామి,మత్స్యశాఖ అధ్యక్షులు సుంకరి స్వామి మాట్లాడుతూ మా ఊరు ప్రజలు,మా సంఘ సభ్యులు ఆ తల్లి దయతో చల్లని చూపులతో అందరం క్షేమంగా ఉండాలని కోరుకుంటూ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశామన్నారు.గత నాలుగు సంవత్సరాల కిందట అమ్మవారి ఆలయ నిర్మాణం చేపట్టి,ప్రతి సంవత్సరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుల సభ్యులు సుభాష్,భీమరాజు, నాగయ్య, కొమురయ్య, భిక్షపతి,బాబు,నాగరాజు, సుధాకర్, సదానందం,శ్రీనివాస్, మహిళలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాలమాకుల గ్రామంలో సోనూసూద్ సందడి

## కస్తూర్బా గురుకుల పాఠశాల సందర్శన

## విద్యార్థులకు ల్యాప్ టాప్ లు అందిస్తానని హామీ

## పాఠశాలల అభివృద్ధికి ముందుకు రావాలని పిలుపు



పంజాబ్ లో పుట్టిపెరిగినా కూడా తెలంగాణ ప్రజలను తన కుటుంబ సభ్యులలాగా భావిస్తానని ప్రముఖ నటుడు సోనూసూద్ పేర్కొన్నారు. ఈమేరకు ఆయన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ సమీపంలోని పాలమాకుల గ్రామంలో శుక్రవారం నాడు సందడి చేశారు. గ్రామంలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలను సందర్శించారు. విద్యార్థినులతో మాట్లాడుతూ, సెల్ఫీలు దిగుతూ పాఠశాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. తాను పంజాబ్ కు చెందిన వాడినే అయినా తెలుగు ప్రజలు కూడా తన కుటుంబ సభ్యులేనని చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాలను తన సొంత నిధులతో అభివృద్ధి చేసిన సిద్ధూ రెడ్డిని సోనూసూద్ అభినందించారు. సిద్ధూరెడ్డి తన సోదరుడిలాంటి వాడని, స్కూలును అభివృద్ధి చేయడం గర్వంగా ఉందని అన్నారు. సిద్ధూ రెడ్డిని ఆదర్శంగా తీసుకుని పాఠశాలల అభివృద్ధి కోసం సొసైటీలోని వ్యక్తులు ముందుకు రావాలని సోనూసూద్ పిలుపునిచ్చారు. పాలమాకుల మోడల్ స్కూల్ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేస్తామని సోనూసూద్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.



# రెడీ ఫర్ యాక్షన్

## మోక్షజ్ఞ నయా లుక్...

టాలీవుడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ నందమూరి బాలకృష్ణ కుమారుడు మోక్షజ్ఞను గ్రాండ్‌గా లాంచ్ చేస్తున్నాడని తెలిసిందే. అంటూ ఇప్పటికే మోక్షజ్ఞ జీన్స్ అండ్ బ్లాక్ హుడీ వేసుకొని సూపర్ చామింగ్ లుక్‌లో నడుచుకుంటూ వెళ్తున్న ప్రీ లుక్ షేర్ చేయగా.. మోక్షజ్ఞను ప్రశాంత్ వర్మ ఎలా చూపించబోతున్నాడో హింట్ ఇచ్చేస్తూ.. రిలీజ్ చేసిన స్టైలిష్ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. చాలా రోజుల తర్వాత మరో క్రేజీ లుక్‌ను షేర్ చేశారు మేకర్స్. థిక్ హెయిర్ గెటప్‌లో మ్యాచింగ్ మీసం, గడ్డంతో సూపర్ కూల్‌గా కనిపిస్తూ యాక్షన్‌కు రెడీ అంటూ చెప్పకనే చెబుతున్నాడు మోక్షజ్ఞ. ఈ స్టిల్ నెట్టింట హల్ చల్ చేస్తూ అభిమానులు, నందమూరి ఫాలోవర్లలో సూపర్ హైప్ క్రియేట్ చేస్తుంది. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో రాబోతున్న ఈ సినిమాలో..డైరెక్టర్ ఇంతకీ మోక్షజ్ఞ కోసం ఎలాంటి సీన్లు రెడీ చేశాడు.. సిల్వర్ స్క్రీన్‌పై ఈ అప్‌కమింగ్ యాక్టర్‌తో ఎలాంటి మ్యాజిక్ చేయబోతున్నాడోనంటూ ఆసక్తిగా చర్చించుకుంటున్నారు సినీ జనాలు. మైథలాజికల్ కాన్సెప్ట్‌తో సినిమా రాబోతుందని వార్తలు వస్తుండగా.. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు చివరి దశలో ఉన్నట్టు సమాచారం. ఈ సినిమాకు సంబంధించి మరిన్ని వివరాలపై మేకర్స్ త్వరలోనే క్లారిటీ ఇవ్వబోతున్నారట.

# తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న కీర్తిసురేష్



కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని అగ్ర కథానాయిక కీర్తి సురేశ్ దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో స్వామి వారి సేవలో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి చేరుకున్న నటికి అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో శేష వస్త్రంతో సత్కరించారు. స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. కీర్తి త్వరలో పెళ్లి పీటలు ఎక్కబోతున్నారంటూ వస్తున్న వార్తల నేపథ్యంలో ఆమె స్వామివారిని దర్శించుకోవడం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మరోవైపు తన రిలేషన్‌షిప్ స్టేటస్‌పై కీర్తి సురేష్ బుధవారం అధికారిక ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ప్రియుడు ఆంటోనీతో దీపావళి సందర్భంగా తీసుకున్న ఓ ఫొటోను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసింది. తమ స్నేహబంధం జీవితాంతం కొనసాగనుందని తెలిపింది. ఈ వార్త తెలుసుకున్న పలువురు సినీ సెలబ్రిటీలు కీర్తి సురేష్‌కు శుభాకాంక్షలు అందజేశారు. వచ్చే నెల వీరిద్దరూ వివాహ బంధంతో ఒక్కటి కాబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. డిసెంబర్ 11, 12 తేదీల్లో గోవాలో గ్రాండ్ వెడ్డింగ్ జరగబోతోందంట. ఈ వివాహ వేడుకకు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరుకానున్నట్లు తెలిసింది. అయితే, తమ మధ్య ఉన్న రిలేషన్ షిప్ గురించి ఓపెన్ అయిన కీర్తి సురేష్..



# బిజీగా మారిన త్రిష సినిమాల మీద సినిమాలు

బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న స్టార్ హీరోయిన్లలో టాప్‌లో ఉంటుంది చెన్నై సోయగం త్రిష. ఈ భామ ప్రస్తుతం తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో లీడింగ్ హీరోలతో సినిమాలు చేస్తోంది. త్రిష ఖాతాలో అజిత్ కుమార్ నటిస్తోన్న విదాముయార్చి, చిరంజీవి నటిస్తోన్న విశ్వంభర సినిమాలున్నాయి. దీంతోపాటు మాలీవుడ్ యాక్టర్ టొవినో థామస్ నటిస్తోన్న ప్రాజెక్ట్ కూడా ఉంది. కాగా 2025 జనవరిలో త్రిష అభిమానులు, ఫాలోవర్లకు డబుల్ ట్రీట్ ఇవ్వబోతుందన్న వార్త నెట్టింట రౌండప్ చేస్తోంది. విదాముయార్చి 2025 పొంగళ్ కానుకగా రాబోతున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. మరోవైపు టొవినో థామస్ సినిమా కూడా జనవరిలోనే రాబోతుంది. టొవినో థామస్‌తో చేస్తున్న ఐడెంటిటీ మలయాళంలో త్రిష రెండో ప్రాజెక్ట్.ఈ రెండు సినిమాల విడుదల తేదీలపై క్లారిటీ రావాల్సి ఉండగా.. తాజా వార్తల ప్రకారం ఒకేసారి త్రిష డబుల్ ట్రీట్ ఇవ్వబోతుండటం ఖాయమైనట్టే. ఈ లెక్కన త్రిష అభిమానులకు మాత్రం పండగే అని చెప్పాలి. మరోవైపు మోహన్ లాల్‌తో రామ్, అజిత్ కుమార్-అధిక్ రవిచంద్రన్ గుడ్ బ్యాడ్ అగ్లీ ప్రాజెక్ట్, మణిరత్నం-కమల్ హాసన్ థగ్ లైఫ్ సినిమాలు కూడా త్రిష లైన్‌లో ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన విదాముయార్చి టీజర్‌కు మంచి స్పందన వస్తోంది.

# ఆ రోజు కోసం ఆసక్తిగా

## ఎదురు చూస్తున్నా : నాగ చైతన్య



అక్కినేని నాగ చైతన్య, శోభిత ధూళిపాళ వివాహ వేడుక డిసెంబర్ 4న అన్నపూర్ణ స్టూడియోలో వైభవంగా జరగబోతుంది. అన్నపూర్ణ స్టూడియోస్‌లోని ఏయన్నార్ విగ్రహం ఎదురుగా వీరి వివాహం జరగబోతుంది. అందుకు సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటికే మంగళ స్థానాల కార్యక్రమం కూడా పూర్తి అయింది. పెళ్లి తంతు ప్రారంభంకి సంబంధించిన ఫోటోలు, వీడియోలు ఇప్పటికే సోషల్ మీడియా ద్వారా బయటకు వచ్చేశాయి. అక్కినేని ఫ్యామిలీ మెంబర్స్‌తో పాటు శోభిత కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు ఇప్పటికే అన్నపూర్ణ స్టూడియోస్‌కి చేరుకోవడం జరిగిందని సమాచారం అందుతోంది. ఇటీవల నాగ చైతన్య జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పెళ్లి విషయమై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అన్నపూర్ణ స్టూడియోలో, తాత ఏయన్నార్ విగ్రహం ఎదురుగా జరగబోతున్న పెళ్లి కావడంతో చాలా నెర్వస్‌గా ఉంది. పెళ్లి రోజు కోసం చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను. అన్ని ఆచారాలతో జరగబోతున్న పెళ్లితో శోభితతో కొత్త జీవితం మొదలు పెట్టబోతున్నందుకు చాలా సంతోషంగా ఉందని నాగ చైతన్య పేర్కొన్నారు. శోభితతో తాను చాలా డీప్‌గా కనెక్ట్ అయ్యాను. ఆమె నన్ను అన్ని విధాలుగా అర్థం చేసుకుంటుంది. మా ప్రయాణం అద్భుతంగా ఉండబోతుంది అనే నమ్మకం ఉందని చెప్పుకొచ్చాడు. సమంత నుంచి విడాకులు తీసుకున్న తర్వాత కొన్నాళ్ల పాటు సింగిల్‌గానే జీవితాన్ని సాగించిన నాగ చైతన్య జీవితంలో శోభిత ఏ సమయంలో తారస పడిందో కానీ ఇద్దరు ప్రేమలో పడ్డారు. గత రెండు సంవత్సరాలుగా వీరి ప్రేమకు సంబంధించిన వార్తలు వస్తూనే ఉన్నాయి. ఎట్టకేలకు వారి ప్రేమ విషయాన్ని స్వయంగా అక్కినేని ఫ్యామిలీ నిర్ధారిస్తూ పెళ్లి చేస్తున్నాం అంటూ అధికారికంగా ప్రకటించడం జరిగింది. పెళ్లి విషయాన్ని ప్రకటించిన కొన్ని రోజుల్లోనే వివాహ నిశ్చితార్థం సైతం జరిగింది. పెళ్లి ముహూర్తం కోసం అక్కినేని ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. నాగ చైతన్య సినిమాల విషయానికి వస్తే చందు మొండేటి దర్శకత్వంలో తండేల్ సినిమాను చేస్తున్నాడు. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు నిర్మిస్తున్న ఈ సినిమాలో సాయి పల్లవి హీరోయిన్‌గా నటించడం వల్ల అంచనాలు భారీగా పెరిగాయి. ఇటీవలే విడుదల అయిన బుజ్జితల్లి పాటకి మంచి రెస్పాన్స్ దక్కింది. సంక్రాంతికి రావాలి అనుకున్న ఈ సినిమాను ఫిబ్రవరిలో విడుదల చేయాలని నిర్ణయించారు. సంక్రాంతి పోటీకి వద్దు అనే ఉద్దేశ్యంతో తదుపరి నెలలో విడుదల చేయబోతున్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులు ఈ సినిమా మెచ్చే విధంగా ఉంటుంది.

# పుష్ప-2 నుంచి పీలింగ్స్ సాంగ్ ప్రోమో రిలీజ్



టాలీవుడ్, పాన్ ఇండియాతో పాటు వరల్డ్ వైడ్‌గా మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా పుష్ప 2 ది రూల్. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్‌లో అల్లు అర్జున్ మరోసారి టైటిల్ రోల్‌లో నటిస్తుండగా.. కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ చిత్రం డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో వరుస అప్‌డేట్‌లను ఇస్తుంది చిత్రబృందం. ఈ మూవీ నుంచి ఇప్పటికే ట్రైలర్‌తో పాటు మూడు పాటలను విడుదల చేసిన చిత్రబృందం తాజాగా మరో సాంగ్‌ను అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ మూవీ నుంచి పీలింగ్స్ అనే పాట ప్రోమోను పుష్ప టీమ్ తాజాగా విడుదల చేసింది. కొచ్చిలో జరిగిన మూవీ ఈవెంట్‌లో అల్లు అర్జున్ ఈ పాట గురించి అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించిన ప్రోమోను వదిలారు. ఈ పాటలోని పల్లవి లిరిక్స్‌కు సంబంధించి అన్ని భాషల్లోనూ మలయాళంలోనే ఉండనున్నాయి. ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉన్న ఈ ప్రోమోను మీరు చూసేయండి.